





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 344 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 18 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :344 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 18 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# రసిక బాబు కథలు



పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం

## ఏపిసోడ్–1

- ➡ జర్నలిజం ముసుగులో బ్రోతల్ వ్యాపారం
- ➡ తన వారపత్రికకు గత నెలలో పి.జి.ఆర్.ఐ రిజిస్ట్రేషన్
- ➡ గత ఐదు సంవత్సరాలుగా ఏటువంటి అనుమ-తులు లేకుండా నడుపుతూ...(పీడీఎఫ్ మాత్రమే ప్రింట్ మాత్రం లేదులేండి) అధికారులను ప్రక్క దోవ పట్టించిన రసిక బాబు యవ్వరం మా పాఠకుల కోసం వివరంగా...
- ➡ రసిక బాబు అండ్ కో గత ఐదు సంవత్సరాల గా ఎవరెవరిని ఎలా జర్నలిజం ముసుగులో వంచించింది వివరంగా...
- ➡ రసిక బాబు పై ఎస్సీ ఎస్టీ అట్రాసీటీ కేసును..? పోలీసు బాసులు ఎందుకు నీరుగార్చుతున్నారు..!

- పోలీసు అధికారులు అంతా రసిక బాబుకు స్నేహితులంటా..?
- రాజకీయ, అధికార సంబంధాలు అతన్ని కాపాడుతున్నాయా?
- ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినా, రసిక బాబు పై ఏందుకు కేసు నమోదు చెయ్యలోదో..?
- బాధితులు తమను రసిక బాబు కబంధహస్తాల నుంచి కాపాడాలని వేడుకోలు
- కొత్తగా పోలీసు బ్రోకర్ గా అవతారం

వివరాలు 2లో..

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కేంద్రంగా జర్నలిస్టుగా ముసుగేసుకుని గత 5 సంవత్సరాలుగా రసిక రాజు ఓ నేర సామ్రాజ్యమే నిర్వహిస్తున్నాట్లు విశ్వసనీయ సమాచారం ఈ నేర సామ్రాజ్యానికి స్థానికం గా ఉన్న కొంతమంది పోలీసుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని...అలాగే స్థానిక అధికార నాయకుడి పి.ఏ కూడా తన బిజినెస్ లో పార్టనర్ గా ఉన్నడని విశ్వాసనీయ సమాచారం. ఒక లోకల్ దిన పత్రిక ఎడిటర్ ను అంటూ ఇప్పటివరకు ఆ పత్రికకు ఎటువంటి రిజిస్ట్రేషన్లు లేవు గత నెలలోనే వార పత్రికగా రిజిష్టేసన్ వచ్చింది.రసిక బాబు చేస్తున్న దురాగతాలు రోజు రోజుకు పెరిగిపోతుందటంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ ప్రత్యేక రిపోర్ట్ , తాడేపల్లి గూడెం, ఆగస్టు17:





## ఈ రాత్రికి ఢిల్లీ వెళుతున్న మంత్రి నారా లోకేశ్...

### నేడు కేంద్రమంత్రులతో వరుస భేటీలు

- రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై ప్రధానంగా చర్చ
- సెమీకండక్టర్ యూనిట్ కేటాయించినందుకు కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు
- గడ్కరీ, జైశంకర్ సహా ఆరుగురు కీలక మంత్రులతో భేటీ

రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించేం దుకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈరోజు రాత్రి ఆయన హస్తినకు బయలుదేర నుండగా, సోమవారం నాడు ఆరుగురు కీలక కేంద్ర మంత్రులతో వేర్వేరుగా సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పనులకు మోక్షం కల్పించడం, కొత్త ప్రతిపాదనలు అందజేయడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుం ది. వివరాల్లోకి వెళితే, సోమవారం జరగనున్న ఈ భేటీల్లో భాగంగా కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్,

వివరాలు 2 లో

## జగన్ కు సవాళ్లు విసిరారు... గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

- అనంతపురం ఎమ్మెల్యే, ఎన్టీఆర్ ఫ్యాన్స్ మధ్య వివాదం
- రోజా స్పందన
- అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపలేరంటూ వ్యాఖ్యలు



హైదరాబాద్ పెన్ పవర్:టాలీవుడ్ కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు, ఆయన నటించిన వార్–2 సినిమా ఎలా ఆడుతుందో చూస్తామని అనంతపురం టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించినట్టుగా వార్తలు రావడం... దాంతో ఎన్టీఆర్ ఫ్యాన్స్ భగ్గుమనడం తెలిసిందే. ఎన్టీఆర్ అభిమానులు అనంతపురంలో ఎమ్మెల్యే ప్రసాద్ ఫ్లెక్సీలు ధ్వంసం

వివరాలు 2 లో

## అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం... రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలపై సీఈసీ స్పందన

- కాంగ్రెస్ పార్టీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఈసీ
- ఓటర్లకు ఎల్లప్పుడూ బండరాయిలా అండగా ఉంటామని స్పష్టీకరణ
- బీహార్ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి పక్షపాతం లేదన్న సీఈసీ
- తప్పుడు ప్రచారాలతో తమ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ
- ఓటర్ల ఫోటోలు బహిరంగంగా ప్రదర్శించడం వ్యక్తిగత గోప్యతకు భంగమేనని ఆగ్రహం

హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ' ఆరోపణలను కేంద్ర




ఎన్నికల సంఘం (ఈసీ) తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా తాము రాజీపడబోమని, ఓటర్లకు ఎల్లప్పుడూ బలమైన అండగా నిలుస్తామని స్పష్టం చేసింది.

వివరాలు 2 లో

## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ భూభాగం కోరిన పుతిన్.. జెలెన్ స్కీ ఏమన్నారంటే?

- అలాస్కా భేటీ తర్వాత జెలెన్ స్కీకి ట్రంప్ ఫోన్ కాల్
- తమ భూభాగాన్ని వదులుకునేది లేదన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు
- వైట్ హౌస్ లో ట్రంప్ తో భేటీ కానున్న జెలెన్ స్కీ



హైదరాబాద్ పెన్ పవర్:ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో శనివారం అలాస్కాలో ట్రంప్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో చర్చలు సామరస్య ధోరణిలో జరిగాయని ఇరు దేశాల అధినేతలు ప్రకటించారు. యుద్ధ విరమణకు సంబంధించి స్పష్టమైన ప్రకటన చేయనప్పటికీ శాంతి నెలకొల్పేందుకు పుతిన్ సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. యుద్ధం ఆపేందుకు

వివరాలు 2 లో

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

- ధన్‌ఖడ్ రాజీనామాతో తప్పనిసరి అయిన ఉపరాష్ట్రపతి ఎన్నిక
- ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్
- సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఫలితాలు
- ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు స్పష్టమైన సంఖ్యాబలం
- గతంలో జారండ్ గవర్నర్‌గా, ఎంపీగా పనిచేసిన రాధాకృష్ణన్
- ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టే యోచనలో ఇండియా కూటమి

వివరాలు 2 లో



## జగన్ దేశాన్ని అవమానించారు... జాతికి క్షమాపణ చెప్పాలి

- జగన్ పై నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- స్వాతంత్ర్య దినోత్సవాన జాతీయ జెండాను ఎగరేయలేదని ఆరోపణ
- ఇది స్వాతంత్ర్య సమరయోధులను అవమానించడమేనని వ్యాఖ్య

హైదరాబాద్ పెన్ పవర్:జగన్ అహంకారంతోనే ఇలా ప్రవర్తించారని ధ్వజం

వైసీపీ అధినేత జగన్ పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

వివరాలు 2 లో




## ఈ దీపావళికి డబుల్ బోనస్

- జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలకు కేంద్రం కసరత్తు
- ఈ దీపావళికి ప్రజలకు డబుల్ బోనస్ అందిస్తామన్న ప్రధాని
- వస్తు, సేవల ధరలు తగ్గించి సామాన్యులకు మేలు చేయడమే లక్ష్యం
- ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం
- నిత్యావసరాలపై 5 శాతం, ఇతర వస్తువులపై 18 శాతం పన్ను ప్రతిపాదన
- సెప్టెంబరులో జీఎస్టీ కౌన్సిల్

సమావేశంలో ఆమోదం పొందే అవకాశం

వివరాలు 2 లో



## ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది

- బీహార్ ఓటర్ల జాబితాపై ఈసీ వివరణను తోసిపుచ్చిన కాంగ్రెస్
- రాహుల్ గాంధీ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానం చెప్పలేదని జైరాం రమేశ్ విమర్శ
- ఈసీ అసమర్థత, పక్షపాతం బట్టబయలయ్యాయని తీవ్ర ఆరోపణ

హైదరాబాద్ పెన్ పవర్:బీహార్ ఓటర్ల జాబితా సవరణలో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ వస్తున్న ఆరోపణలపై కేంద్ర ఎన్నికల

వివరాలు 2 లో



# ఈసీ వివరణ వింటుంటే నవ్వొస్తోంది

-మొదటి పేజి తరువాయి

సంఘం (ఈసీఐ) ఇచ్చిన వివరణను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. ఈసీఐ వివరణ ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, వారి వ్యాఖ్యలు నవ్వు తెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేసింది. ఎన్నికల సంఘం అసమర్థత, పక్షపాత వైఖరితో పూర్తిగా బట్టబయలైందని ఆరోపిస్తూ దాడిని మరింత ఉధృతం చేసింది.

నేడు ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగిందని, తాము రాజ్యాంగబద్ధంగా పనిచేసే స్వతంత్ర సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ముసాయిదా జాబితాలపై అభ్యంతరాలు తెలిపేందుకు ఇంకా 15 రోజుల సమయం ఉందని, రాజకీయ పార్టీలు తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని తెలిపారు. తమను ఎవరూ భయపెట్టలేరని ఆయన వ్యాఖ్యానించారు.సీఈసీ ప్రెస్ మీట్ ముగిసిన కొద్ది నిమిషాల్లోనే కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా ఎదురుదాడికి దిగారు. "లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తిన సూటి ప్రశ్నలకు సీఈసీ అర్థవంతంగా సమాధానం ఇవ్వలేదు. ఆయన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి" అని విమర్శించారు. అధికారికంగా కాకుండా వర్గాల ద్వారా సమాచారం లీక్ చేసే ఈసీ, ఇప్పుడు నేరుగా మాట్లాడటం ఇదే మొదటిసారని ఆయన చురక అంటించారు.

"రాహుల్ గాంధీకి సీఈసీ బెదిరింపుల విషయానికొస్తే, ఈసీ డేటాలోని వాస్తవాలనే రాహుల్ ప్రస్తావించారు. ఎన్నికల సంఘం తన అసమర్థతతోనే కాకుండా, పచ్చి పక్షపాతంతో కూడా పూర్తిగా బట్టబయలైంది" అని జైరాం రమేష్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కొంతకాలంగా రాహుల్ గాంధీ, బీహార్ ఓటర్ల జాబితా విషయంలో అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా ఈసీ కుమ్మక్కైందని ఆరోపిస్తున్నారు. ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన మూడు రోజుల తర్వాత ఈసీ ఈ ప్రెస్ మీట్ పెట్టడం గమనార్హం. ఈసీ వివరణతో ప్రతిపక్షాలు ఏకీభవించకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరేలా కనిపిస్తోంది.

## జగన్ కు సవాళ్లు విసిరారు...
## గేమ్ చేంజర్, వీరమల్లు సినిమాలు ఏమయ్యాయి?

-మొదటి పేజి తరువాయి

చేయడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై వైసీపీ మహిళా నేత రోజా స్పందించారు.

"ఇవేమైనా ఈవీఎంలు అనుకున్నారా... మార్చివేసి మోసం చేయడానికి! సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరించడానికి వీళ్లెవరు? పెద్ద ఎన్టీఆర్ అభిమానులు, చిన్న ఎన్టీఆర్ అభిమానులు అందరూ కూడా చిన్న ఎన్టీఆర్ సినిమాలు చూస్తారు. వీళ్లు (టీడీపీ ఎమ్మెల్యే ప్రసాద్) చిన్న ఎన్టీఆర్ సినిమాలు ఆపేస్తాం అని బెదిరించడం చూస్తుంటే, అరచేతిని అడ్డంపెట్టి సూర్యుడ్ని ఆపేస్తాం అన్నంత హాస్యాస్పదంగా ఉంది.

సినిమా బాగుంటే ఎవరూ ఏం చేయలేరు, ఎవరూ అడ్డుకోలేరు. సినిమా బాగాలేకపోతే ఎవరూ ఆడించలేరు. హరిహర వీరమల్లు విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఎమ్మెల్యేలు తలకిందులుగా తపస్సులు చేసి, టికెట్లు ఫ్రీగా ఇస్తే కూడా వాళ్ల అభిమానులే థియేటర్లకు రాలేక ఏడుస్తూ ఆ సినిమాను ఎలా తిట్టారో మనం కళ్లారా చూశాం. ఇప్పటికైనా వాళ్లు తెలుసుకోవాల్సింది... రాజకీయాలు రాజకీయల్లా చేయండి. సినిమాల విషయం సినిమావాళ్లు చూసుకుంటారు.

సినిమా ఫంక్షన్లలో జగన్ ను తిట్టడం, సవాళ్లు విసరడం చేస్తే... గేమ్ చేంజర్, హరిహరవీరమల్లు వంటి సినిమాలు ఏమయ్యాయో మనం కళ్లారా చూశాం. కాబట్టి, సినిమాను రాజకీయాన్ని మిక్స్ చేయొద్దు. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లో లేరు... ఆయన సినిమాలు చేసుకుంటున్నారు. ఆయన సినిమాలు ఎలా హిట్టవుతున్నాయి, ఆయన పెర్ఫార్మెన్స్ కు ఇంటర్నేషనల్ లెవల్లో ఏ విధంగా అవార్డులు వస్తున్నాయి అనేది మనం చూస్తూనే ఉన్నాం. కానీ, మైక్ లు ఉన్నాయని, పచ్చ చానళు ఉన్నాయని, తాము ఏం చెప్పినా వేస్తారని అనుకుంటే... చూసే జనం నవ్వుతారు" అంటూ రోజా పేర్కొన్నారు.

## అలాంటి బెదిరింపులకు మేం లొంగిపోం...
## రాహుల్ గాంధీ 'ఓట్ల చోరీ'
# ఆరోపణలపై సీఈసీ స్పందన

-మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు.

"ఎన్నికల సంఘం భుజంపై తుపాకీ పెట్టి రాజకీయాలు చేయాలని చూస్తే, మేము అలాంటి బెదిరింపులకు లొంగిపోమని స్పష్టం చేస్తున్నాం. పేద, ధనిక, వృద్ధులు, మహిళలు, యువత అనే తేడా లేకుండా అన్ని వర్గాల ఓటర్లకు ఈసీ నిర్భయంగా అండగా నిలుస్తుంది" అని ఆయన ఉద్ఘాటించారు.

బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. రాజకీయ పార్టీల మధ్య తాము ఎలాంటి వివక్ష చూపబోమని, ఏ పార్టీకి చెందిన వారైనా సరే తమ రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వర్తించడంలో వెనకడుగు వేయబోమని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పారదర్శకంగా పనిచేస్తున్నారని, వారు ధృవీకరించిన పత్రాలు, వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు.

"క్షేత్రస్థాయిలో పార్టీలు నియమించిన ప్రతినిధులు ధృవీకరించిన విషయాలు రాష్ట్రస్థాయి లేదా జాతీయస్థాయి నేతలకు చేరడం లేదో, లేక వాస్తవాలను పక్కనపెట్టి వారిని తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం" అని జ్ఞానేశ్ కుమార్ అన్నారు.

కొందరు నేతలు ఓటర్ల ఫోటోలను బహిరంగంగా ప్రదర్శించడంపై సీఈసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల సంఘంపై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా
## మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థిని ఎన్డీఏ కూటమి ఖరారు చేసింది. మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్న సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలతో తన పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన జార?ండ్ గవర్నర్‌గా, 1998 నుంచి 2004 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా పనిచేశారు. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీఏకు సంఖ్యాబలం స్పష్టంగా ఉంది. సుమారు 422 మంది సభ్యుల మద్దతు ఉండటంతో రాధాకృష్ణన్ విజయం లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 7న విడుదల చేసింది. దీని ప్రకారం, సెప్టెంబర్ 9న పోలింగ్ జరగనుంది. నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ కాగా, ఆగస్టు 22న నామినేషన్ల పరిశీలన, ఆగస్టు 25న నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా నిర్ణయించారు. రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నిక జరగనుంది.

మరోవైపు, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి కూడా తమ తరఫున ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఎన్డీఏకు ఉన్న బలమైన సంఖ్యాబలం ముందు ప్రతిపక్ష అభ్యర్థి గెలుపు కష్టమేనని అర్థమవుతోంది.

# రసిక బాబు కథలు

- మొదటి పేజి తరువాయి

వివరాల్లోకి వెళితే గతంలో పంటపనులు చేసుకుని పసువులను మేపుకుని జీవనం సాగిస్తున్న రసికబాబు, అనంతరం బ్రోతల్ వ్యాపారం ప్రారంభిచాడని... అలా కొంతమంది జర్నలిస్టులతో పరిచయం పెంచుకుని తన దందాకు కాపు కాసేందుకు జర్నలిజాన్ని తన బ్రోతల్ వ్యాపారానికి అడ్డుగా పెట్టుకుని, తన సామాజిక వర్గానికి చెందిన కొందరిని బ్లాక్ మెయిల్ చేసి వారిని తన గుప్పిట్లో పెట్టుకుని, తనకు వారంతా మద్దతుగా ఉన్నారంటూ తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, నియోజకవర్గాలతో పాటు రాజమహేంద్రవరంలో సుమారు 10 వరకు వ్యభిచార గృహాలు నిర్వహిస్తూ బాగానే సంపాదిస్తున్నాడని బాధితుల ద్వారా విశ్వానీయ సమాచారం..

ఎగ్జిబిషన్లలో దందాలు: జిల్లాలో జరిగే ఎగ్జిబిషన్లకు స్థలాలు కుదిర్చిస్తామంటూ యజమానులతో డీల్స్ చేసి, లోపాయికారీగా చివరికి వారికి ఆ అనుమతులు లేవు, ఇ అనుమతులు లేవు అంటూ వసూళ్ల దందాకు పాల్పడుతున్నాడని పలు ఆరోపణలు ఉన్నాయి... అధికారులు వీటిపై కూడా ఆరా తీస్తే అసలు డొంక కదులుతుంది.పోలీసు అధికారులు అంతా తనకు స్నేహితులు తాను ఎలా చేయమంటే ఎలా చేస్తారంటూ... అధికారులతో సన్నిహితంగా మెలుగుతూ పలువురును బెదిరిస్తూ, పోలీసు బ్రోకర్ పనులు కూడా చేస్తున్నాడని అతని బారిన పడి మోసపోయిన వారు అంటున్నారు, తనకు బాగా తెలిసిన ఒక మహిళను మాయమాటలతో లోపరచుకుని ఆమె భర్తకు దూరం చేశాడని ఆ భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ రసిక బాబు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు నెలలు గడుస్తున్న అరెస్టు చేయకపోవడం పట్ల వాళు అనుమానాలకు తావిస్తుంది. తమకు వేరే దిక్కు లేక వ్యభిచారం చేస్తున్న తమ వద్దకు కొందరిని తీసుకువెళ్లి వారందరూ పోలీసులని చెప్పి బెదిరించి, బ్రోతర్ల వద్ద నుంచి వేలాది రూపాయలు దోచుకుపోతున్నాడని, ఇతని బారిన పడ్డవారు లబోదిబోమంటున్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ రసిక బాబు దురాగతాలపై నిజాయితీ గల, ఓ అధికారితో విచారణ చేయించి రసిక బాబు చేస్తున్న ఆకృత్యాలకు అడ్డుకట్ట చేయాలని పలువురూ రసిక బాబు బారిన పడినవారు కోరుతున్నారుకొత్తగా

పోలీసు బ్రోకర్ గా అవతారం : గత నెల లోనే రిజిస్ట్రేషన్ వచ్చిన తన పిడిఎఫ్ వార పత్రికను నిబంధనలకు విరుద్ధంగా దిన పత్రికగా చూపిస్తూ.. గత ఐదు సంవత్సరాల నుంచి తాను నడుపుతున్న పేపర్ దిన పత్రికగా నడుపుతూ, ఆ పత్రికతో అటు ప్రజలను, ఇటు అధికారులను తప్పుదోవ పట్టిస్తూ. (పీడీఎఫ్ కాపీని మాత్రమే) "అధికారులు అంతా నా స్నేహితులు, నేను చెప్పిందే జరుగుతుంది" అని పోలీసు అధికారులతో సన్నిహితంగా తిరుగుతూ, పలువురిని బెదిరిస్తున్నాడని, కొత్తగా పోలీసు బ్రోకర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడని రసిక బాబు చేతిలో మోసపోయిన వారు చెబుతున్నారు...?

రసిక బాబు బాధితుల గోడు : తమకు వేరే దారి లేక ఈ వృత్తి లో ఉన్న తమను వ్యభిచార గృహాలకు, పోలీసుల పేరుతో వచ్చి బెదిరింపులకు గురైన బాధితులు "మాకు వేరే దిక్కు లేక కష్టాలు పడుతున్నాం, రసిక బాబు నుంచి మమ్మల్ని రక్షించాలి" అని వాపోతున్నారు. మోసపోయిన కుటుంబాలు, బ్లాక్ మెయిల్‌కు గురైన వ్యాపారులు, రసిక బాబు బారిన పడ్డ మహిళలు, అందరూ నిజాయితీగల పోలీసు అధికారుల జోక్యం కోరుతున్నారు.

రసిక బాబు అరెస్ట్ ప్రశ్నార్థకం: ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినా రసిక బాబు పై నెలల తరబడి ఎందుకు అరెస్టు జరగలేదన్నది స్థానికంగా చర్చనీయాంశమైంది. దీనిపై డీఎస్పీ స్థాయి అధికారి ఇన్వేష్టిగేషన్ చేసారా లేదా అన్నది తేలాల్సి ఉంది..?జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?: రసిక రాజు ఆకృత్యాలు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంలేదు., స్టేషన్ లో ఉన్న అధికారులు

తమ స్టేషన్ పరిధిలోనే బాధితులను నయనో..భయానో...వంచించి వారిపైనే కేసులు పెడతాం..? అని అనడంతో బాధితులు చేసేది లేక వెనక్కు వెళ్లిపోతున్నారని విశ్వాసనీయ సమాచారం.. దీంతో రసిక రాజు చేస్తున్న ఆకృత్యాలు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల వద్దకు వెళ్లడంలేదని సమాచారం.

రాజకీయ, అధికార సంబంధాలు అతన్ని కాపాడుతున్నాయా?: తనను తాను జర్నలిస్టుగా పరిచయం పెంచుకుని కొందరు నాయకులకు, అధికారులకు అమ్మాయిలను పంపిస్తుండటంతో ఆ సంబంధాలు రసిక రాజును గట్టిగా కాపాడుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**బాధితుల డిమాండ్** : బాధితులు తమను రసిక బాబు కబంధహస్తాల నుంచి కాపాడాలని, లోకల్ పోలీసులతో కాకుండా నిజాయితీగల ఒక ఉన్నతాధికారి ఈ వ్యవహారంపై శాఖ పరంగా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, రసిక బాబుకు అడ్డుకట్ట వేసి తమని రక్షించాలని కోరుతున్నారు.

# ఈ దీపావళికి డబుల్ బోనస్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ ఏడాది దీపావళికి దేశ ప్రజలకు డబుల్ బోనస్ అందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. వస్తు, సేవల ధరలను తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేందుకు జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో రెండు ప్రధాన రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తూ ఆదివారం ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

సుపరిపాలన విస్తరణే తమకు సంస్కరణ అని పేర్కొన్న ప్రధాని, ప్రజల జీవితాలను, వ్యాపారాలను సులభతరం చేసేందుకు రానున్న రోజుల్లో మరిన్ని సంస్కరణలు రానున్నాయని తెలిపారు. "ఈ ప్రయత్నంలో భాగంగా జీఎస్టీలో తర్వాతి తరం సంస్కరణలు రాబోతున్నాయి. ఈ దీపావళికి జీఎస్టీ సంస్కరణల రూపంలో పౌరులకు డబుల్ బోనస్ లభిస్తుంది" అని మోదీ అన్నారు.

ఈ సంస్కరణలకు సంబంధించిన పూర్తి ఫ్రేమ్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాలకు పంపించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అన్ని రాష్ట్రాలు సహకరించాలని ప్రధాని కోరారు. మరోవైపు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్‌కు కీలక ప్రతిపాదనలు పంపింది. ప్రస్తుతం ఉన్న 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం అనే నాలుగు శ్లాబుల స్థానంలో... కేవలం 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే అమలు చేయాలని ప్రతిపాదించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

ఈ కొత్త విధానంలో సామాన్యులు వినియోగించే నిత్యావసరాలు, ఆరోగ్య సంబంధిత వస్తువులు, హస్తకళలు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై 5 శాతం పన్ను ఉంటుంది. ఫ్రిజ్, టీవీ వంటి ఇతర తయారీ వస్తువులపై 18 శాతం పన్ను విధిస్తారు. అయితే, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాలు, పాన్ మసాలా వంటి లగ్జరీ, హానికర వస్తువులపై 40 శాతం ప్రత్యేక పన్ను విధానం యథాతథంగా కొనసాగుతుంది.

ఈ ప్రతిపాదనపై చర్చించి ఆమోదం తెలిపేందుకు జీఎస్టీ కౌన్సిల్ సెప్టెంబరులో సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ పన్నుల హేతుబద్ధీకరణ ద్వారా దేశంలో వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు ప్రతి ఇంటికీ, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తాయని, అలాగే వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

# పవన్ కల్యాణ్ ను 'పొలిటికల్ తుఫాన్'గా అభివర్ణించిన రజనీకాంత్

రజనీకాంత్ కెరీర్ కు 50 ఏళ్లు
శుభాకాంక్షలు తెలియజేసిన పవన్ కల్యాణ్
నా ప్రియమైన సోదరుడు అంటూ తలైవా రిప్లయ్

ఇద్దరు అగ్ర కథానాయకులు, ఒకరు సినీ ప్రపంచాన్ని ఏలుతున్న సూపర్ స్టార్, మరొకరు అటు సినిమా రంగంతో పాటు ఇటు రాజకీయాల్లోనూ కీలక శక్తిగా ఎదిగిన నేత. వీరిద్దరి మధ్య సోషల్ మీడియా వేదికగా జరిగిన ఓ ఆత్మీయ సంభాషణ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సూపర్ స్టార్ రజనీకాంత్ చేసిన ఓ ట్వీట్, దానికి పవన్ ఇచ్చిన వినమ్రమైన సమాధానం వారి అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

రజనీకాంత్ సినీ కెరీర్ లో 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అందుకు ప్రతిస్పందనగా రజనీకాంత్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నా ప్రియమైన సోదరుడు, రాజకీయ తుఫాన్ పవన్ కల్యాణ్ గారూ.. మీ ఆత్మీయ శుభాకాంక్షలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. దేవుడి ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలి" అని తన పోస్టులో పేర్కొన్నారు. పవన్‌ను తలైవా 'పొలిటికల్ తుఫాన్' అని సంబోధించడం ఈ పోస్టులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

రజనీకాంత్ ప్రశంసలకు పవన్ కల్యాణ్ ఎంతో గౌరవపూర్వకంగా స్పందించారు. "గౌరవనీయులైన రజనీకాంత్ గారూ.. పెద్దన్న సమానులైన మీకు నమస్కారాలు. మీ ప్రేమపూర్వక మాటలకు, ఆశీస్సులకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వాటిని నా హృదయంలో ఎంతో గౌరవంతో పదిలంగా దాచుకుంటాను. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో, విజయాలతో మీ ప్రస్థానాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నాను," అని బదులిచ్చారు. ప్రస్తుతం ఈ ఇద్దరు ప్రముఖుల మధ్య జరిగిన ఈ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## జగన్ దేశాన్ని అవమానించారు...
## జాతికి క్షమాపణ చెప్పాలి

-మొదటి పేజి తరువాయి

స్వాతంత్ర్య దినోత్సవం వంటి పవిత్రమైన రోజున జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి జగన్ గైర్హాజరు కావడం దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, "స్వాతంత్ర్య దినోత్సవం నాడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయకపోవడం కేవలం అహంకారం మాత్రమే కాదు, మన దేశ స్వాతంత్ర్య పోరాటాన్ని తీవ్రంగా అవమానించడం" అని వ్యాఖ్యానించారు. జగన్ చర్య, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు విఘాతం కలిగించేలా ఉందని విమర్శించారు.

జగన్ తన వైఖరితో దేశ గౌరవాన్ని కించపరిచారని ఆరోపించిన లోకేశ్, ఈ చర్యకు గాను ఆయన తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## యుద్ధం ఆపడానికి ఉక్రెయిన్ భూభాగం కోరిన పుతిన్.. జెలెన్ స్కీ ఏమన్నారంటే?

-మొదటి పేజి తరువాయి

పుతిన్ పలు షరతులు విధించారని తెలుస్తోంది.

ఈ సమావేశం అనంతరం ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో ఫోన్ లో మాట్లాడారు. యుద్ధ విరమణకు పుతిన్ ప్రధానంగా విధించిన షరతును ఆయనకు వివరించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు పేర్కొంటున్నాయి. ఉక్రెయిన్, రష్యా సరిహద్దుల్లోని డొనెట్స్క్ రీజియన్ ను తమకు వదిలివేయాలని, ఆ ప్రాంతం మొత్తాన్నీ స్వాధీనం చేయాలని పుతిన్ డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ డిమాండ్ ను ట్రంప్ ఉక్రెయిన్ అధ్యక్షుడికి వివరించగా.. తమ భూభాగాన్ని వదులుకునేందుకు జెలెన్ స్కీ ససేమిరా అన్నట్లు తెలుస్తోంది.

డొనెట్స్క్, లుహాన్ స్క్ ప్రాంతాల్లో సహజ వనరులు పుష్కలంగా ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతాలు. ఇక్కడ ఉక్కు, బొగ్గును తవ్వితీస్తున్నారు. భౌగోళికంగా ఈ ప్రాంతాలు ఉక్రెయిన్ లో అంతర్భాగంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఇందులో చాలా భాగం రష్యా ఆక్రమించింది. కేవలం 30 శాతం ప్రాంతమే ఉక్రెయిన్ అధీనంలో ఉంది. ఇప్పుడు ఈ భాగాన్ని కూడా స్వాధీనం చేయాలని పుతిన్ డిమాండ్ చేస్తున్నారు.

## ఈ రాత్రికి ఢిల్లీ వెళుతున్న మంత్రి నారా లోకేశ్...

-మొదటి పేజి తరువాయి

విదేశాంగ మంత్రి జైశంకర్‌లతో లోకేశ్ సమావేశమవుతారు. అదేవిధంగా, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఓడరేవులు, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌లతో కూడా ఆయన భేటీ అయి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలను వారికి అందజేయనున్నారు.

ఈ పర్యటనలో భాగంగా, ఇటీవల రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ యూనిట్‌ను మంజూరు చేసినందుకు కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను కలిసి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులను వేగవంతం చేసే దిశగా మంత్రి లోకేశ్ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్న విషయం తెలిసిందే.

## ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ కు సీఎం చంద్రబాబు, లోకేశ్ శుభాకాంక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పేరును ప్రకటించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి టీడీపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, సీపీ రాధాకృష్ణన్ ఎంతో అనుభవం ఉన్న రాజనీతిజ్ఞుడని, ఎంతో గౌరవనీయమైన నాయకుడని కొనియాడారు. దేశానికి ఆయన సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించారని ప్రశంసించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని టీడీపీ మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

ఎన్డీయే కూటమి భాగస్వామిగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయానికి తమ పార్టీ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు అభినందనలు తెలియజేశారు. రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం సరైన నిర్ణయమని అభిప్రాయపడ్డారు.

## టిటిడి ఛైర్మనకు ఘన సన్మానం




**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 17 :** టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడిని చెన్నై తెలుగు సంఘం ఘనంగా సన్మానించింది. చెన్నైలోని అయ్యావూ మహల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తమిళనాడు మునిసిపల్ శాఖా మంత్రి కెఎన్ నెహ్రూ, మానవ వనరుల శాఖా మంత్రి పీకే శేఖర్‌బాబులు గజమాలలతో సత్కరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులుగా ఆయన చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా



## తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం




**తిరుమల పెన్ పవర్ ఆగస్టు 17 :** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో ఆదివారం ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని (శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శ్రీమలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధులలో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు. ముందుగా శ్రీమలయప్పస్వామివారు, శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా పలు ప్రాంతాల్లో సాగిన ఈ ఉట్లోత్సవంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, అదనపు ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల క్షేమమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

### – మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం,పెన్ పవర్ ఆగస్టు 17 :** రాయలసీమ దాల్ మరియు ఫ్రైడ్‌గ్రామ్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని కలసి ముఖ్యమైన వినతి పత్రాన్ని సమర్పించారు. రైతుల దగ్గర నుంచి లేదా మార్కెట్ యార్డ్ వెలుపల శనగలను కొనుగోలు చేసే సందర్భంలో మార్కెట్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉత్పత్తి మరియు పశువుల మార్కెట్ చట్టం, 1966 ప్రకారం, మార్కెట్ యార్డ్‌లో జరిగే లావాదేవీలకు మాత్రమే మార్కెట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, కానీ ప్రస్తుతం మార్కెట్ కమిటీలు, రైతుల పొలాల్లో లేదా గిడ్డంగుల్లో కొనుగోలు చేసిన శనగలపై కూడా మార్కెట్ ఫీజును వసూలు చేస్తున్నాయి. ఇది చట్ట విరుద్ధమే కాకుండా రైతులకు మరియు మిల్లర్లకు ఆర్థిక భారాన్ని మోపుతోందని వారు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, కేరళల్లో ఇలాంటి కొనుగోళ్లపై ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని కూడా ప్రతినిధులు గుర్తు చేశారు. ఒక్కో దాల్ మిల్‌లో కనీసం 50 మంది కార్మికులు పనిచేస్తున్నారని, ఫీజు రాయితీ ద్వారా రైతులు, మిల్లర్లు, కార్మికులు అందరూ లాభపడతారని వారు వివరించారు. ఈ సందర్భంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ, రైతుల సమస్యల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూల దృక్పథం కలిగి ఉంటుందని స్పష్టం చేశారు. రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసే సందర్భంలో అనవసరమైన రుసుములు విధించడం చట్టపరంగానూ సరికాదని, ఇటువంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని ఆయన స్పష్టంచేశారు. అసోసియేషన్ ప్రతినిధులు లేవనెత్తిన అంశాలను వెంటనే వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో చర్చించి, అవసరమైతే సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. రైతులు, మిల్లర్లు, కార్మికులు మూడు వర్గాలూ లాభపడే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు. రైతు క్షేమమే ప్రభుత్వానికి ప్రథమ కర్తవ్యము. రైతులకు అన్యాయం జరగకుండా, మిల్లర్లకు అనవసర భారం పడకుండా తగిన మార్గదర్శకాలు రూపొందించేలా మేము చర్యలు తీసుకుంటాం అని మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లే సమానమైన సౌకర్యాలు లభించేలా చూడాలని కూడా ఆయన మంత్రి అచ్చంనాయుడును కోరారు. దీనివల్ల రాష్ట్రంలోని వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని, మిల్లర్లకు ఉపశమనం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి. సుబ్బయ్య, కొండ వెంకటనారాయణ, తలుపుల సురేంద్రనాథ్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం-సేవా సంస్థల కలయికతో
## ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం, పెన్ పవర్ ఆగస్టు 17 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం నుండి మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న 25 మంది రోగులను బెంగళూరులోని వైదేహి ఆసుపత్రికి పంపే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సును జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, రోగులకు శస్త్రచికిత్స ఖర్చులు సహా అన్ని వైద్య సదుపాయాలను సంస్కృతి సేవా సమితి ట్రస్ట్ భరిస్తుందని వెల్లడించారు. సేవ చేయడం ద్వారానే మనిషి జీవితానికి నిజమైన సార్థకత లభిస్తుంది. అవసరమైన వారికి చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మోకాళ్ల నొప్పులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ ప్రయత్నం ఒక కొత్త ఆశను కలిగిస్తుందని, రోగులు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవితం వైపు అడుగులు వేస్తారని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైదేహి ఆసుపత్రి డాక్టర్లు సంజయ్, పవన్, లోకేష్ భరణి, సుంకేష్, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, ఓట్ల నరేంద్ర, భక్తవత్సలం, రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు






**ఒంగోలు, పెన్ పవర్, ఆగస్టు 17 :** ఆల్ ఇండియా కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు ఒంగోలు నగరం మినీ స్టేడియం నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర కరాటే ఉపాధ్యక్షులు నల్లూరి మోహన్ రావు అధ్యక్షులు వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ మొదటిసారిగా జాతీయస్థాయి కరాటే పోటీలు ఒంగోలు నిర్వహించడం అభినందనీయమని బాలికలకు ఆత్మ రక్షణ కొరకు కరాటే ఎంతో అవసరమని జాతీయస్థాయి కరాటే పోటీలు మన జిల్లాలో జరగడం గర్వకారణం అని ఈ కరాటే పోటీల్లో క్రీడాకారులను అభినందించారు. ఆల్ ఇండియా హెడ్ కోచ్ కీర్తన్ కొండూరు మాట్లాడుతూ 12 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు 700 మంది పాల్గొన్నారు మన క్రీడాకారులు కరాటేలో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు అన్నారు . స్పోర్ట్స్ కరాటే దు అసోసియేషన్ జిల్లా చైర్మన్ మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తు మూల అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు ఎంతోమంది శిక్షణ ఇచ్చి కరాటేలో రాష్ట్ర జాతి స్థాయిలో జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేశారని ఆయన్ని అభినందించారు. ఈ సందర్భంగా జాతీయ కోచ్ కీర్తన్ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించి జ్ఞాపకం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ఎస్ఎన్ పాడు శాసనసభ్యులు బి ఎం విజయ్ కుమార్. ఏపీ టూరిజం చైర్మన్ నూక సాని బాలాజీ ఏపీఐఐసీమరి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ. సౌత్ ఇండియా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ కే ఎంఎల్ శాస్త్రి ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి జయప్రకాష్ నారాయణ సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండవ మురలీకృష్ణ. స్పోర్ట్స్ కరాటే దు అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండవరపు రాఘవ. ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుర్ర భాస్కరరావు. ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు. జాతీయస్థాయి 43వ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2015 పోటీలను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళి కృష్ణ పాల్గొన్నారు.

## కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు
## ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కట్టుదిట్టం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం,పెన్ పవర్ ఆగస్టు 17 :** శ్రీ సత్యసాయి జిల్లా, ధర్మవరం పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద అనుమానితుల అరెస్టు ఘటనపై రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించారు. మంత్రి మాట్లాడుతూ, కేంద్ర నిఘా సంస్థల ఆధారాలు, స్థానిక పోలీసుల అప్రమత్తతతో ఈ అరెస్టులు జరిగినట్టు తెలిపారు. ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితుడి అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగుతున్నదని ఆయన స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో కుట్ర కోణం ఉన్న అవకాశాన్ని విస్మరించలేమని పేర్కొంటూ, ధర్మవరంలో ప్రశాంతతను చెడగొట్టే అలజడులు సృష్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు.

ధర్మవరం శాంతియుత పట్టణం. ఇక్కడ సామాజిక సౌహార్ద్రాన్ని భంగపరచే యత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాయి. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అలజడులకు తావివ్వకూడదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఘటనపై మరిన్ని వివరాలు అధికారిక నిఘా సంస్థల నివేదికల ద్వారా త్వరలో వెలుగులోకి వస్తాయి. అప్పటి వరకు ఊహాగానాలకు లొంగకుండా, సహనంతో ఉండాలని అందరినీ కోరుతున్నాను. అంతేకాక, ధర్మవరం ప్రజల భద్రత, సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మంత్రి యాదవ్ పునరుద్ఘాటించారు.

## అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - తుడా విసి శుభం బన్సల్ పిలుపు



**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 17 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆనాధికార లేఔట్ల మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం 2020 పొడిగించుచు సవరణ ఉత్తర్వులు జీవో నెంబర్ 134 జారీ చేసిందని తుడా వైస్ చైర్మన్ శుభం బన్సల్ ఒక ప్రకటనలు తెలియజేశారు. 2020 డిసెంబర్ 31 నాటికి దరఖాస్తు చేసుకోలేని ప్లాట్ యజమానులకు ప్రయోజనం కల్పించడానికి మరియు 2025 జూన్ 30 ముందు వేసిన అనధికార లేఔట్లలో రిజిస్ట్రేషన్ కాబడిన అనధికార ఫ్లాట్లను ప్రణాళిక బద్ధంగా తీసుకురావడానికి ఈ పథకము కొనసాగింపు చేయబడిందని తెలిపారు. ఈ పథకము మున్సిపల్, స్థానిక సంస్థలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వెలుపల మాస్టర్ ప్లాన్లు జోనల్ డెవలప్మెంట్ ప్లాన్లు పరిధిలోని గ్రామపంచాయతీలు మరియు పరిశ్రమల ప్రాంత పరిధిలోని ప్రాంతాలకు వర్తిస్తుంది. ఈ పథకంలో ఆమోదించబడిన లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా కానీ మరియు స్వయంగా కానీ అనధికార లేఅవుట్ లో ఉన్న మీ స్థలముల ప్లాన్లు తయారుచేసుకుని అపరాధ రుసుములో 50% లేదా 10,000/ రూపాయలకు తగ్గకుండా చెల్లించి నోటిఫికేషన్ ఇచ్చిన రోజు నుంచి 90 రోజులలోపు సంబంధిత యాజమాన్యపు హక్కు పత్రములు మరియు ప్లాన్లతో ఆన్లైన్ పోర్టల్ dtcp. ap. gov. in/LRS ద్వారా దరఖాస్తు చేసుకొనవలెనని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అక్రమ లేఅవుట్ వేసిన యాజమాన్యం అందులో ప్లాట్స్ కొనుగోలు చేసిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వెలుగులోకి బ్రిటిష్ కాలం నాటి 12టోలాస్, పిడిబాకు..





**మైదుకూరు పెన్ పవర్ ఆగస్టు 17 :** మైదుకూరు మున్సిపాలిటి విశ్వనాథపురంగ్రామంలో బ్రిటిష్ కాలం నాటి 12టోలాస్ (ఇనుప తూనికరాయి), పిడిబాకు లాంటి వస్తువులు వెలుగులోకివచ్చినట్లురచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం మీడియాకు తెలిపారు. టోలా అనేది భారతదేశంలో బరువును కోలవడానికి ఉపయోగించే ఒక సాంప్రదాయ యూనిటన్నారు. గతంలో ఎలక్ట్రానిక్ త్రాసులు లేనప్పుడు వస్తువులను సరిగా తూకం వేయటానికి ఈరకమైనబరువును ఉపయోగించేవారని చెప్పారు. ఇది కాస్ట్ ఐరన్‌తో తయారు చేయబడిందని తెలిపారు. దక్షిణాసియా (బ్రిటిష్ కాలం కంటే ముందు),భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వాణిజ్యంలో ఒకప్పుడు చారిత్రక ప్రాముఖ్యతను కలిగిన ప్రామాణిక కొలమానంగా ఉండేదని వివరించారు. సాధారణంగా రెండు, నాలుగు,ఎనిమిది,పది, ఇరవై టోలాస్ దొరుకుతాయని, పన్నెండు టోలాస్ అరుదైనదని తెలిపారు. ఇది చారిత్రక పురాతన వాణిజ్యపద్ధతులకు సంబంధించినదని చెప్పారు. పిడిబాకు అనేది చిన్న పదునైన కత్తి లేదా ఖడ్గం. పిడిబాకును కటారి అని కూడా అంటారన్నారు. పిడికిలితోపట్టుకొని ఉపయోగించే బాకని, సాధారణంగా దీన్ని రక్షణ కోసం, యుద్ధాలలోను ,వేట కోసం వాడే ఆయుధమని తెలిపారు. ఇది ఆయా కాల సాంకేతికతను, యుద్ధ పద్ధతులను ప్రతిబింబించేలా ఉందని వివరించారు. ఇది పదునైనఅంచుతో ,ఉపరితలం గరుకుగా, మధ్యలో వెడల్పుగా కర్రకు అమర్చటానికి ఒక సాకెట్ (గూడు) ఉందన్నారు. విశ్వనాథపురం గ్రామస్తుడు మూర్తి వెంకటేష్ తన పూరి గుడిసె(కొట్టం)లోని మచ్చు (కొట్టంలో వస్తువులను పైన ఉంచే చోటు) శుభ్రం చేస్తుండగా ఈ వస్తువుల బయల్పడ్డాయని ఆవివరాలను తనకు చెప్పారని రమేష్ తెలిపారు. మైదుకూరు ప్రాంతంలో పురాతన చరిత్రకు సంబంధించిన గని ఉందని, మరింత పరిశోధన చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన వివరించారు.



## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**ధర్మవరం పెన్ పవర్ ఆగస్టు 17 :** అనంతపురం జిల్లా పంపునూరులో గల సుబ్రమణ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ, రామ లాలిత్య శిష్య బృందం 15 మందిచే కూచిపూడి, నాగిని నాట్యం, కుంభ జ్యోతి నాట్యం, కోలాటం లాంటి నృత్య ప్రదర్శనలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఆలయ కమిటీ వారు గురువులను శిష్యులను ఘనంగా శాల్వాలతో సత్కరించారు. గురువు బాబు బాలాజీ మాట్లాడుతూ మాకు ఇటువంటి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని తెలిపారు. హిందూ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు కూడా ప్రతి ఒక్కరు అందించాలని వారు తెలిపారు.



80 కోట్ల ఆస్తి... పద్మశ్రీ పురస్కారం...

## అయినా అంత్యక్రియలు చందాలతో!

- పెన్ పవర్ కృష్ణారెడ్డి.. మనో బందు..



**కడప పెన్ పవర్ ఆగస్టు 17 :** వృద్ధాప్యం ఒక వరం కాదు, శాపం అంటూ సమాజంలో ఒంటరి బతుకును గడుపుతున్న ఎందరో పండు టాకులకు శ్రీనాథ్ ఖండేల్ వాల్ జీవితం ఒక నిలువు టద్దం. 80 కోట్ల ఆస్తిపాస్తులు సంపాదించినా, వందకు పైగా ఆధ్యాత్మిక పుస్తకాలు రాసినా, పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నా, జీవిత చరమాంకంలో ఒంటరితనమే ఆయనకు మిగిలింది. కాశీలో పుట్టిన శ్రీనాథ్ ఖండేల్‌వాల్ ఆధ్యాత్మిక సాహిత్యంలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయన కలం నుండి జాలువారిన ప్రతి అక్షరం ఒక వేదంలా భాసించేది. సమాజానికి మంచిని బోధించిన ఆయన జీవితం మాత్రం విషాదాంతమైంది. తన కొడుకు, కూతురు ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఎన్నో కలలు కన్నారు. కొడుకు వ్యాపారవేత్తగా, కూతురు సుప్రీంకోర్టు లాయర్‌గా మారినప్పుడు ఆయన ఆనందానికి అవధులు లేవు. కానీ, ఆ ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు. ఆయన ఆస్తిపై కన్నేసిన పిల్లలు, ఆయన అనారోగ్యంతో ఉన్నప్పుడు రోడ్డుపై వదిలేశారు. సమాజానికి వెలుగు చూపిన ఆ మహానుభావుడి జీవితం చీకట్లో మునిగిపోయింది. ఆస్తి, అంతస్తులు, గౌరవం, పురస్కారాలు... అన్నీ ఉన్నప్పటికీ, కన్నబిడ్డల ప్రేమకు నోచుకోలేకపోయారు. కొందరు సామాజిక కార్యకర్తలు రోడ్డుపై పడి ఉన్న శ్రీనాథ్‌ను గుర్తించి, కాశీలోని ఒక వృద్ధాశ్రమంలో చేర్చారు. ఆ వృద్ధాశ్రమం ఆయనకు ఒక కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. అక్కడ ఆయన సంతోషంగానే ఉన్నారు. కానీ, ఆయన మనసులో మాత్రం ఒకటే బాధ. కన్నబిడ్డలు ఒక్కసారైనా వచ్చి పలకరించకపోవడం ఆయన గుండెను గాయం చేసింది. ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించినప్పుడు, ఆ వృద్ధాశ్రమమే ఆయనకు ఆశ్రయం కల్పించింది. చివరకు, ఆ ఒంటరి పోరాటం ముగిసింది. శ్రీనాథ్ ఖండేల్‌వాల్ కన్నుమూశారు. ఆయన మరణవార్తను పిల్లలకు తెలియజేసినప్పుడు, వారికి తీరిక లేదని సమాధానం ఇచ్చారు. 80 కోట్ల ఆస్తిని అనుభవించిన ఆ కొడుకు, కూతురు తమ తండ్రి చివరి చూపు చూడటానికి కూడా రాలేదు. మానవత్వానికి మరణశయ్యపై నిలువున నిలిచిన ఆ దృశ్యం కంటిని తడి చేస్తుంది. చివరికి, ఒక సామాజిక కార్యకర్త అయిన అమన్, ప్రజల నుంచి విరాళాలు సేకరించి, ఆ మహానుభావుడి అంత్యక్రియలు పూర్తి సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సంఘటన మన సమాజంలో మానవత్వం ఎంత క్షీణించిందో, వృద్ధుల పట్ల మన వైఖరి ఎలా మారిందో తెలియజేస్తుంది. శ్రీనాథ్ ఖండేల్‌వాల్ ఒక పద్మశ్రీ పురస్కార గ్రహీతగా కాదు, ఒక బాధిత తండ్రిగా చరిత్రలో నిలిచిపోయారు.

జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల,పెన్ పవర్ ఆగస్టు 17 :** జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈదురు గాలులు, మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచించిందన్నారు. ఈ మేరకు వర్షాల సహాయక చర్యల నిమిత్తం నంద్యాల కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు 08514-293903 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కంట్రోల్ రూమ్ 24-7 ప్రకారం పనిచేస్తుందన్నారు. ఏదేని అనుకోని అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే ఆర్డీవో కార్యాలయాలు, తాసిల్దార్ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నదులు, వంకలు పరివాహ ప్రాంతాలు, అన్ని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రైతులు వారికి సంబంధించిన పంటలు, ధాన్యము, పశు సంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలి. ప్రజలందరూ అత్యవసర మైతే తప్ప బయటికి రావద్దు... ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాలన్నారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులను సిద్దంగా ఉంచుకోవాలనివైద్యశాఖాధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బ్రౌన్ గ్రంథాలయానికి బీరువా, పుస్తకాల బహూకరణ



**కడప పెన్ పవర్ ఆగస్టు 17 :** తప్పెట్ల కొత్తపల్లికి చెందిన స్వర్గీయ మల్లిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం బీరువాను, ఆయన వ్యక్తిగత గ్రంథాలయంలోని వంద పుస్తకాలను ఆయన కుమారుడు, పెన్నా సిమెంట్స్ విశ్రాంత జనరల్ మేనేజర్ మల్లిరెడ్డి సుబ్బారెడ్డి ఆదివారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు, ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకటరమణలకు అందజేశారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ వారు బహూకరించిన విలువైన గ్రంథాల్లో విష్ణు పురాణం, వామన పురాణం, శ్రీమద్భాగవతం (వ్యాసుడు), ఆంధ్ర మహాభారతం, పోతన భాగవతం, శివరాత్రి మాహాత్మ్యం, శ్రీమద్భగవద్గీత, ఆంధ్రవాల్మీకి రామాయణం, కాళికాంబా సప్తశతి, కాళీమకుట కందములు, శ్రీమదాంధ్రాభ్యుదయం, ఉషశ్రీ రామాయణం, గీతామకరందం, శ్రీశైల చరిత్ర లాంటివి ఉన్నాయన్నారు. గ్రంథాలయానికి బీరువాను, పుస్తకాలను బహూకరించిన మల్లిరెడ్డి సుబ్బారెడ్డిని యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ ఎం.మౌనిక, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## మహిళలే సమాజ శక్తి : మంత్రి సత్యకుమార్ యాదవ్

అక్కాచెల్లెళ్ల రాఖీ నా బాధ్యతను గుర్తు చేస్తుంది - మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం,పెన్ పవర్ ఆగస్టు 17 :** ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారికి రాఖీలు కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన మహిళలు మాట్లాడుతూ, ధర్మవరం పట్టణం అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు కృషి చేస్తున్న తీరు పట్ల తమకున్న గౌరవాన్ని తెలియజేశారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా సోదరీమణులుగా తమపై రక్షణ, ఆదరణ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలే సమాజానికి శక్తి. తల్లులుగా, అక్కాచెల్లెళ్లుగా, గృహిణులుగా, వృత్తి నిపుణులుగా ప్రతి రంగంలోనూ మహిళలు సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నారు. వారికి రక్షణ, గౌరవం కల్పించడం నా ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో మహిళా సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2

టీ-షర్ట్స్ ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం పెన్ పవర్ ఆగస్టు 17 :** ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభం కానున్న అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 టీ-షర్టులను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం, ఐకమత్యం పెంపొందుతాయని, యువత చురుకుగా క్రీడలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.అదేవిధంగా రెండో సీజన్‌ను మరింత విస్తృత స్థాయిలో, ఎక్కువమంది యువత పాల్గొనేలా, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా నిర్వహించాలని తెలిపారు. తరువాత అదే వేదికపై మంత్రి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా లబ్ధి పొందిన 31 మంది అనారోగ్య బాధితులకు రూ. 15,13,747/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వైద్య సహాయం అందుతున్నదని అన్నారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మతం, కులం, రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, క్రికెట్ కోచ్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, లీలావతి, శ్యామ్ రావు, మైనార్టీ నాయకులను నబి రసూల్, అనిల్, గిరిరాజు నగేష్, నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తగినంత నిద్ర వల్ల కలిగే ప్రయోజనాలు..

సింధు అప్పల రెడ్డి.. మధుసూదనా సాయి కార్డియాలజీ రీసెర్చ్ సెంటర్





**కడప పెన్ పవర్ ఆగస్టు 17 :** మనిషి ఆరోగ్యానికి నిద్ర ఆహారం, నీరు ఎంత ముఖ్యమో అంతే అవసరం. శరీరానికి శక్తిని నిల్వ చేయడం, కణాలను పునరుద్ధరించడం, మెదడులో వ్యర్థాలను తొలగించడం, హార్మోన్ల సక్రమ విసర్జను all these happen only during proper sleep. నిద్రను నిర్లక్ష్యం చేయడం వల్ల శరీరం, మెదడు, మనసు అన్నీ దెబ్బతింటాయి. కాబట్టి నిద్రను ఒక శక్తివంతమైన ఔషధంలా తీసుకోవాలి.

1. Energy Conservation - శక్తి పరిరక్షణ :

శక్తి పరిరక్షణ సిద్ధాంతం ప్రకారం మన శరీరం నిద్ర ద్వారా తక్కువ శక్తిని వినియోగిస్తుంది. రాత్రిపూట నిద్రలో జీవక్రియ రేటు తగ్గిపోతుంది. దీని వలన మనం రోజువారీ కేలరీ వినియోగాన్ని తగ్గించుకుంటాము. పరిశోధనల ప్రకారం రోజుకు 8 గంటల నిద్ర 24 గంటల చక్రంలో సమతుల శక్తి పొదుపును ఇస్తుంది. అంటే, నిద్ర శరీరానికి ఒక రకమైన శక్తి నిల్వ వ్యవస్థగా పనిచేస్తుంది.

2. Cellular Repair - కణాల పునరుద్ధరణ :

నిద్ర సమయంలో శరీరం తనను తాను మరమ్మత్తు చేసుకుంటుంది. కండరాలు, కణజాలం పునరుత్పత్తి అవుతాయి. ప్రోటీన్లు, హార్మోన్లు విడుదలై శరీరాన్ని కొత్త శక్తితో నింపుతాయి. కణాల పునరుద్ధరణ ద్వారా గాయాలు త్వరగా మానిపోతాయి. దీర్ఘకాల నిద్ర లేమి శరీరం బలహీనతకు దారితీస్తుంది. కాబట్టి మంచి నిద్ర శరీర నిర్మాణానికి సహజ వైద్యంలా ఉంటుంది.

3. Brain Function & Memory - మెదడు పనితీరు&జ్ఞాపకశక్తి

నిద్రలో మెదడు గ్లిమ్ఫాటిక్ సిస్టమ్ యాక్టివ్ అవుతుంది. ఇది రోజంతా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తుంది. న్యూరాన్లు పునర్వ్యవస్థీకరించబడతాయి. దీని వలన అభ్యాసం, జ్ఞాపకశక్తి, సమస్య పరిష్కారం, సృజనాత్మకత మెరుగుపడతాయి. పరిశోధనల ప్రకారం నిద్ర జ్ఞాపకాలను బలపరుస్తుంది, అవసరం లేని సమాచారాన్ని తొలగిస్తుంది. అంటే, నిద్ర లేకుండా చదివితే మనసు గందరగోళం అవుతుంది.

4. Emotional Wellbeing - భావోద్వేగ శ్రేయస్సు :

నిద్ర భావోద్వేగాలను నియంత్రిస్తుంది. అమిగ్డాలా, హిప్పోకాంపస్, స్ట్రియాటం వంటి మెదడు భాగాలు నిద్రలో ఎక్కువగా యాక్టివ్ అవుతాయి. దీని వలన కోపం, భయం, ఆందోళన తగ్గుతాయి. తగినంత నిద్ర లేనప్పుడు అమిగ్డాలా ఎక్కువగా రియాక్ట్ అవుతుంది. దీని వలన మనం చిన్న విషయానికే ఎక్కువగా ఆగ్రహిస్తాం. కాబట్టి భావోద్వేగ సమతుల్యతకు నిద్ర ఒక సహజ థెరపీ.

5. Weight Management - బరువు నియంత్రణ :

నిద్రలో ఆకలి హార్మోన్లైన గ్రెలిన్ తగ్గిపోతుంది, లెప్టిన్ పెరుగుతుంది. దీని వలన మనం ఎక్కువగా తినకుండా సులభంగా తృప్తి చెందుతాం. కానీ నిద్ర లేమి గ్రెలిన్ పెంచి, లెప్టిన్ తగ్గిస్తుంది. దీని వలన ఆకలి ఎక్కువై అధికంగా తినడం జరుగుతుంది. దీర్ఘకాలంలో ఊబకాయం, డయాబెటిస్ వంటి సమస్యలు వస్తాయి. సరైన నిద్ర బరువును నియంత్రించే సహజ మార్గం.

6. Insulin Sensitivity - ఇన్సులిన్ పనితీరు :

నిద్ర ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. రాత్రిపూట మెదడు తక్కువ గ్లూకోజ్ వినియోగిస్తుంది, శరీరం మొత్తం రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. నిద్ర లేమి ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. దీని వలన డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువవుతుంది. కాబట్టి డయాబెటిక్ రోగులకు నిద్ర అత్యంత ముఖ్యమైన చికిత్సలో భాగం.

7. Immunity Boost - రోగనిరోధక శక్తిలి

నిద్ర బలమైన రోగనిరోధక వ్యవస్థను తయారు చేస్తుంది. నిద్ర లేమి వల్ల శరీరానికి క్రిములపై పోరాడే శక్తి తగ్గిపోతుంది. ఫలితంగా ఇన్ఫెక్షన్లు, వైరల్ ఫీవర్, ఫ్లూ వంటి వ్యాధులు ఎక్కువగా వస్తాయి. తగినంత నిద్ర సైటోకైన్స్ అనే ప్రోటీన్లను విడుదల చేస్తుంది. ఇవి ఇన్ఫెక్షన్లను అడ్డుకుంటాయి. కాబట్టి మంచి నిద్ర ఆరోగ్యకరమైన సైనికుల్లాంటి రక్షణను ఇస్తుంది.

8. Mental Health - మానసిక ఆరోగ్యంలి

నిద్ర మరియు మానసిక ఆరోగ్యం ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. డిప్రెషన్, ఆందోళన, ఒత్తిడిall these increase with lack of sleep. అలాగే మానసిక సమస్యలు కూడా నిద్రను ప్రభావితం చేస్తాయి. దీన్ని vicious cycle అంటారు. ఒకసారి ఈ సైకిల్ మొదలైతే, శరీరం మరియు మనస్సు రెండూ దెబ్బతింటాయి. కాబట్టి మానసిక ప్రశాంతత కోసం మంచి నిద్ర అవసరం.

ముగింపు (Conclusion)

నిద్ర అనేది మన శరీరానికి, మనస్సుకు సహజ వైద్యుడు. శక్తి పరిరక్షణ, కణాల పునరుద్ధరణ, మెదడు పనితీరు, భావోద్వేగ నియంత్రణ, బరువు నిర్వహణ, ఇన్సులిన్ పనితీరు, రోగనిరోధక శక్తిall these depend on good sleep. కాబట్టి ప్రతిరోజూ కనీసం 7-8 గంటల నాణ్యమైన నిద్ర తప్పనిసరి. నిద్రను అల వాటుగా కాకుండాఅవసరమని గుర్తిస్తేనే ఆరోగ్యం కాపాడుకోవచ్చు.

## ఏది ఏమైనా జరగనీ... సింధూ రెడ్డి



రామాయణ, మహాభారత కథల్లో అనేక ప్రశ్నార్థక మైన సంఘటనలు జరిగాయి.శ్రీరాముడు వాలిని చెట్టు చాటు నుండి సంహరించడం, ద్రోణుడు ఆయుధాలు వదిలేయడానికి ఆయన కుమారుడు మరణించాడని అబద్ధం చెప్పడం, తద్వారా ద్రోణుడు ఆయుధాలు పరిత్యజించడం లాంటి సంఘటనలు నైతిక విలువలకు విరుద్ధమైనప్పటికీ, ఉన్నతమైన లక్ష్యాలను సాధించడానికి అవి ఆ కాలంలో అవసరమయ్యాయి. మన సాధనలో ముందుకు పోవడానికి ఈ చిట్కాలు అవసరం లేకపోయినప్పటికీ, అటువంటి వాటిని అనుసరించడం మంచిది కాదని నా అభిప్రాయం. ఏదైనా జరగనీ అనే బాబూజీ సిద్ధాంతాన్ని అనుసరించడం సరైన పద్ధతి అని నా అభిప్రాయం. సేకరణ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి

**(ది పవర్ ఆఫ్ పారడాక్స్-దాజీ పార్ట్ 3)**

సెప్టెంబరు 5 నుండి 7వ తేదీ వరకు

## శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 17 :** తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది. ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 5వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 6న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 7న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.750/- చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు ) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు, 2 వడలు బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు 2వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సెప్టెంబరు 4వ తేదీన అంకురార్పణ సందర్భంగా తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 5వ తేదీ అభిషేకానంతర దర్శనం, లక్ష్మీ పూజ సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు 5, 6, 7వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టిటిడి రద్దు చేసింది.

**సెప్టెంబరు 2న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం :** శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబరు 2వ తేదీన ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రమిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 10 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు.

## ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సి.పి.రాధాకృష్ణన్ ఖరారు



తమిళనాడు బీజేపీ సీనియర్ నేత సి.పి. రాధాకృష్ణన్. సి.పి.రాధా కృష్ణన్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న సి.పి.రాధాకృష్ణన్. గతంలో ఝార?ండ్, తెలంగాణకు గవర్నర్‌గా పనిచేసిన సి.పి.రాధాకృష్ణన్. కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్.

## జ్ఞానం అంటే మన సమర్థతల అన్నిటిని ఉత్తమముగా సద్వినియోగపరుచుకోవడం...

- సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పెన్ పవర్



Shri.S.Krishna Reddy
REGIONAL DIRECTOR, EDUCATIONAL CELL, A.P&TS

**కడప పెన్ పవర్ ఆగస్టు 17 :** మన జీవితాన్ని మన పూర్తి సామర్థ్యం మేరకు జీవిస్తున్నామా? ఒంటె అడిగిన ప్రశ్నలు

ఒకప్పుడు ఒంటె, ఒంటె పిల్ల మాట్లాడుకుంటున్నాయి.

ఒంటె పిల్ల – "నాన్నా! చాలా కాలంగా నా మనసులో కొన్ని ప్రశ్నలు ఉన్నాయి, కానీ వాటికి సమాధానాలు దొరకలేదు. ఆ ప్రశ్నలు నిన్ను అడగవచ్చా?" ఒంటె – "తప్పకుండా నాయనా, అడుగు, నేను చెప్పగలిగితే, వాటికి ఖచ్చితంగా సమాధానం ఇస్తాను." ఒంటె పిల్ల –"మనకు ఒంటెలకి వీపు మీద మూపురాలు ఎందుకు ఉన్నాయి ?"

పెద్ద ఒంటె – "నాయనా, మనం ఎడారి జీవులం, మన వెనుక భాగంలో ఒక మూపురం ఉంటుంది, దానిలో నీటిని నిల్వ చేసుకోవచ్చు. చాలా రోజులు నీరు లేకుండా బ్రతకడానికి ఇది మనకు సహాయపడుతుంది."

ఒంటె పిల్ల – "సరే...మరి మన కాళ్ళు అంత పొడవుగా, పాదాలు గుండ్రంగా ఎందుకు ఉన్నాయి?".

ఒంటె – "నేను నీకు చెప్పినట్లుగా, మనం ఎడారి జీవులం. అక్కడి భూమి ఇసుకతో నిండి ఉండడంతో దాని మీదే మనం నడవాలి. పొడవాటి కాళ్ళు, గుండ్రని పాదాల కారణంగా, మనం ఇసుకలో నడవడానికి సౌకర్యంగా ఉంటుంది".

ఒంటె పిల్ల – "సరే, మనకు మూపురం, పొడవాటి కాళ్లు, గుండ్రని కాళ్ళు ఉండడం వెనుక ఉన్న కారణాన్ని నేను అర్థం చేసుకున్నాను. కానీ మన కనురెప్పలపై వెంట్రుకలు మందంగా ఉండటానికి కారణం నాకు అర్థం కాలేదు. ఈ మందపాటి వెంట్రుకల కారణంగా కొన్నిసార్లు నేను చూడటానికి ఇబ్బందిపడుతున్నాను. అవి ఎందుకు అంత దట్టంగా ఉంటాయి?".


ఒంటె – "నాయనా! ఈ కనురెప్పల మీది వెంట్రికలు మన కళ్లకు కవచంలా పనిచేస్తాయి. ఎడారి దుమ్ము, ఇసుక నుండి మన కళ్లను కాపాడతాయి." ఒంటె పిల్ల – "ఓహో ! మన ఒంటెలకు నీరు నిల్వ ఉండేందుకు మూపురం, ఇసుక నేలపై సాఫీగా నడవడానికి పొడవాటి కాళు ,, గుండ్రని పాదాలు, కళ్లను దుమ్ము నుంచి రక్షించేందుకు మందపాటి కనురెప్పల వెంట్రుకలు ఉన్నాయని ఇప్పుడు నాకు అర్థమైంది. కాబట్టి మనం ఎడారిలో జీవించాలి కదా, నాన్నా?

అటువంటప్పుడు మనం ఈ జూ లో ఏమి చేస్తున్నాం?"

ఆ ప్రశ్నకు ఒంటె వద్ద సమాధానం లేదు.

ఒంటె తాను ఉన్న చోట తన ఇష్టంతో లేదు, సంపూర్ణ స్వేచ్ఛతో లేదు! కానీ మిత్రులారా, మనం ఇప్పుడు ఎక్కడ ఉన్నా, మన ఇష్టానుసారం, మన స్వంత నియమానుసారం ఉన్నాం. ప్రకృతి ద్వారా మనకు అందించబడిన ఈ సామర్థ్యాన్ని మనం పూర్తిగా ఉపయోగించుకోగలుగుతున్నామా? చాలా మంది ప్రతిభావంతులుగా ఉన్నప్పటికీ, వారు తమ ప్రతిభను సరైన రంగంలో/స్థానంలో ఉపయోగించకపోవడం వల్ల జీవితంలో విజయం సాధించలేకపోతున్నారు. జ్ఞానం అంటే మన సమర్థతలన్నింటినీ ఉత్తమంగా ఉపయోగించుకోవడం.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**




## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైఎస్సార్సీపీ నేతలు



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 16 :** బల్లవోలు గ్రామం టిడిపి నాయకులు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాకర యశ్వంత్ తన అనుచరులు, కార్యకర్తలు సుమారు 300 మందితో కలిసి శనివారం ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, టిడిపి నాయకులు తానంకి నానాజీ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు వినయ్ కుమార్ రెడ్డితో కలిసి పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ ముందుకు పోవాలని చాకర యశ్వంత్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిలుకూరు పట్టాభి రెడ్డి, చిలుకూరు పిఎసిఎస్ అధ్యక్షులు కొండ రామచంద్రారెడ్డి ,తిక్కవరం సర్పంచ్ కోడూరు సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానం అంటే మన సమర్థతల అన్నిటిని ఉత్తమముగా సద్వినియోగపరుచుకోవడం...

### - సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పెన్ పవర్





**కడప పెన్ పవర్ ఆగస్టు 17 :** మన జీవితాన్ని మన పూర్తి సామర్థ్యం మేరకు జీవిస్తున్నామా? ఒంటె అడిగిన ప్రశ్నలు

ఒకప్పుడు ఒంటె, ఒంటె పిల్ల మాట్లాడుకుంటున్నాయి. ఒంటె పిల్ల – "నాన్నా! చాలా కాలంగా నా మనసులో కొన్ని ప్రశ్నలు ఉన్నాయి, కానీ వాటికి సమాధానాలు దొరకలేదు. ఆ ప్రశ్నలు నిన్ను అడగవచ్చా?"

ఒంటె – "తప్పకుండా నాయనా, అడుగు, నేను చెప్పగలిగితే, వాటికి ఖచ్చితంగా సమాధానం ఇస్తాను."

ఒంటె పిల్ల –"మనకు ఒంటెలకి వీపు మీద మూపురాలు ఎందుకు ఉన్నాయి ?"

పెద్ద ఒంటె – "నాయనా, మనం ఎడారి జీవులం, మన వెనుక భాగంలో ఒక మూపురం ఉంటుంది, దానిలో నీటిని నిల్వ చేసుకోవచ్చు. చాలా రోజులు నీరు లేకుండా బ్రతకడానికి ఇది మనకు సహాయపడుతుంది."

ఒంటె పిల్ల – "సరే...మరి మన కాళ్ళు అంత పొడవుగా, పాదాలు గుండ్రంగా ఎందుకు ఉన్నాయి?".

ఒంటె – "నేను నీకు చెప్పినట్లుగా, మనం ఎడారి జీవులం. అక్కడి భూమి ఇసుకతో నిండి ఉండడంతో దాని మీదే మనం నడవాలి. పొడవాటి కాళ్ళు, గుండ్రని పాదాల కారణంగా, మనం ఇసుకలో నడవడానికి సౌకర్యంగా ఉంటుంది".

ఒంటె పిల్ల – "సరే, మనకు మూపురం, పొడవాటి కాళ్లు, గుండ్రని కాళ్ళు ఉండడం వెనుక ఉన్న కారణాన్ని నేను అర్థం చేసుకున్నాను. కానీ మన కనురెప్పలపై వెంట్రుకలు మందంగా ఉండటానికి కారణం నాకు అర్థం కాలేదు. ఈ మందపాటి వెంట్రుకల కారణంగా కొన్నిసార్లు నేను చూడటానికి ఇబ్బందిపడుతున్నాను. అవి ఎందుకు అంత దట్టంగా ఉంటాయి?".

ఒంటె – "నాయనా! ఈ కనురెప్పల మీది వెంట్రికలు మన కళ్లకు కవచంలా పనిచేస్తాయి. ఎడారి దుమ్ము, ఇసుక నుండి మన కళ్లను కాపాడతాయి." ఒంటె పిల్ల – "ఓహో ! మన ఒంటెలకు నీరు నిల్వ ఉండేందుకు మూపురం, ఇసుక నేలపై సాఫీగా నడవడానికి పొడవాటి కాళ్లు, గుండ్రని పాదాలు, కళ్లను దుమ్ము నుంచి రక్షించేందుకు మందపాటి కనురెప్పల వెంట్రుకలు ఉన్నాయని ఇప్పుడు నాకు అర్థమైంది. కాబట్టి మనం ఎడారిలో జీవించాలి కదా, నాన్నా?

అటువంటప్పుడు మనం ఈ జూ లో ఏమి చేస్తున్నాం?"

ఆ ప్రశ్నకు ఒంటె వద్ద సమాధానం లేదు.

ఒంటె తాను ఉన్న చోట తన ఇష్టంతో లేదు, సంపూర్ణ స్వేచ్ఛతో లేదు! కానీ మిత్రులారా, మనం ఇప్పుడు ఎక్కడ ఉన్నా, మన ఇష్టానుసారం, మన స్వంత నియమానుసారం ఉన్నాం. ప్రకృతి ద్వారా మనకు అందించబడిన ఈ సామర్థ్యాన్ని మనం పూర్తిగా ఉపయోగించుకోగలుగుతున్నామా? చాలా మంది ప్రతిభావంతులుగా ఉన్నప్పటికీ, వారు తమ ప్రతిభను సరైన రంగంలో/స్థానంలో ఉపయోగించకపోవడం వల్ల జీవితంలో విజయం సాధించలేకపోతున్నారు. జ్ఞానం అంటే మన సమర్థతలన్నింటినీ ఉత్తమంగా ఉపయోగించుకోవడం.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

# సంగోపాంగ శ్రీ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం ప్రారంభం





**తిరుపతి పెన్ పవర్ ఆగస్టు 17 :** భక్తుల ఐశ్వర్యం, ఆయురారోగ్య సంపదలు కాంక్షిస్తూ తిరుమల ధర్మగిరిలోని శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞానపీఠంలో ఆదివారం సాయంత్రం నుండి సంగోపాంగ శ్రీ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం ఘనంగా ప్రారంభమైంది. ఈ మహాయాగం ఆగస్టు 20వ తేది వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించబడుతుంది.

తొలి రోజు సాయంత్రం 6 గంటలకు ఆచార్యవరణం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణం, వేదారంభం కార్యక్రమాలు వైదికంగా నిర్వహించారు. మొత్తం 32 మంది వేదపండితుల సమక్షంలో జరిగే ఈ మహాయాగంలో వేదపారాయణం, సుందరకాండ పారాయణం తదితర వైదిక క్రతువులు జరుగుతాయి. ఆగస్టు 20న పూర్ణాహుతితో యాగం ముగుస్తుంది. ఈ మహాయాగంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఎస్వీ వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ శ్రీ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని, ఇతర అధికారులు, పాల్గొన్నారు.























## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

### ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437

### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**వైయస్సార్ కడప పెన్ ఆగస్టు 17 :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం :** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, పెన్ పవర్ ఆగస్టు 17 :** ఈనెల 18 వ తేదీన సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో 18.8.25 తేదీన ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## 21న గూడూరులో జాబ్ మేళా

### – పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం



**గూడూరు, పెన్ పవర్, ఆగస్టు 16 :** ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 21న స్థానిక డి ఆర్ డబ్ల్యు కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. నిరుద్యోగ యువత కోసం శ్రీసిటీ,మేనకూరు సెజ్,ఈఎంసి క్లస్టర్, తిరుపతి, చెన్నై లోని 16 బహుళజాతి కంపెనీల లో 680 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎ.ఇ.పి హనుమంతరావు, ప్రిన్సిపాల్, డిఆర, ఆర్.లోకనాదం, ప్లేస్మెంట్ ఆఫీసర్, తిరుపతి జిల్లా నైపుణ్యా అభివృద్ధి సంస్థ అధికారి చెన్నయ్య , స్కిల్ హబ్ కోఆర్డినేటర్, ఏపీ ఎస్ఎస్డిసి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిల్లలకు నిత్యావసర వస్తువులు వితరణ




**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) ఆగస్టు 17 :** కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, బియ్యం, పోస్టాఫీసు నందు ప్రతి నెలా 1000 రూ జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఏ ఆధారం లేని కుటుంబాల్లోని పిల్లల్ని సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకొని పిల్లల్ని వారి సంరక్షకుల వద్దనే ఉంచి ప్రతినెలా వారి జీవన భృతికై నిత్యావసర వస్తువులు బియ్యం అందజేయడమే కాకుండా, పిల్లల భవిష్యత్తు అవసరాలకు ప్రతి నెలా పోస్టాఫీసు నందు 1000 రూ నగదును జమ చేస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ – రాద, డాక్టర్ బి సతీష్ – డాక్టర్ పి ఉషారాణి, డాక్టర్ పార్థసారథి రాజు – డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ కె ఆనంద్ కుమార్ – డాక్టర్ టి మాధవి లత, డాక్టర్ సుబ్బారెడ్డి – డాక్టర్ పి పద్మజ, పచ్చి పులుసు వేదవ్యాస్, ఎం నితిన్ కుమార్ – నిఖిల లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.పిల్లలు ఎంతో ఇష్టంగా చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మీకు సహాయం అందజేస్తున్న దాతలకు, తల్లిదండ్రులకు మరియు మీకు అండగా నిలిచిన సంయుక్త సేవా సంస్థకు మంచిపేరు తీసుకొని రావాలని తెలిపారు. సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ఎప్పుడు అనారోగ్యం వచ్చినా వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్ లకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రిగెడ్డ లో వ్యర్థాలను వెలికి తీసే పనులను స్వయంగా పరిశీలిన





- వర్షాల కారణంగా వస్తున్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి.
- జీవీఎంసీ కమిషనర్.కేతన్ గార్గ్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్,ఆగస్టు 17 :** విశాఖ నగరంలో విపరీతంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా ఎర్రిగెడ్డ లో వ్యర్థాలు ఎక్కువగా చేరుతాయని వెంటనే వాటిని తొలగించేలా నిరంతరం వెలికితేత పనులు చేపట్టాలని , నగరంలో వర్షాల కారణంగా ఏర్పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని జీవీఎంసీ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. ఆదివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ ను , అలాగే ఎర్రిగెడ్డ లో వ్యర్థాలను వెలికి తీసే పనులను స్వయంగా పరిశీలించారు. విశాఖ నగరంలో నిరంతరం కురుస్తున్న వర్షాలు కారణంగా కొండవాలు , లోతట్టు ,మురికివాడ ప్రాంతాల్లో , పలు కాలనీలలో ఏర్పడుతున్న సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు స్వయంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై నిర్వాహకులను ఆరా తీశారు.

వర్షాల కారణంగా 41 ప్రజా ఫిర్యాదులు సిటీ ఆపరేషన్ సెంటర్ కి అందగా వాటిని సంబంధిత జోనల్ అధికారులకు సమాచారం అందించా మని, ఇప్పటికే 37 ఫిర్యాదుల యొక్క సమస్యలను పరిష్కరించడం జరిగిందని , అందులో ముఖ్యంగా పలుచోట్ల చెట్లు విరిగిపడినవి, కాలువల్లో అడ్డంకులు ఏర్పడి నీరు నిలువ ఉన్నవి, భూగర్భ మురుగు నీటి కాలువ పొంగి పొర్లినవి, తదితర సమస్యలు పై ఫిర్యాదులు ఉన్నాయన్నారు. నిరంతరం ప్రజా ఫిర్యాదులను గమనిస్తూ సంబంధిత అధికారు లకు సమాచారం అందించి వెంటనే సమస్య లను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, అలాగే అందరు జోనల్ కమిషనర్లు, అధికారు లు, ఉద్యోగులు వర్షాలు కారణంగా చేపట్టవలసి న విధులపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం జోన్- 5 లో గల 41 వార్డులో నున్న ఎర్రిగెడ్డ లో వర్షాలకు అధికంగా వస్తున్న వ్యర్థాలను ఈ ఎక్స్ 200 ,ఈ ఎక్స్ 70, జెసిబి యంత్రాలతో వెలికి తీస్తున్న పనులను స్వయంగా పరిశీలించారు.ఎర్రిగెడ్డ లో ఉన్న మూడు స్క్రీన్ ల పనితీరును పరిశీలించి స్క్రీన్ల మధ్య ఎక్కువగా ఖాళీలు ఉన్నందున వాటి మధ్య ఎం.ఎస్. స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని, యంత్రాల పనివేళలను అడిగి తెలుసుకుని వర్షాల కారణంగా అధికంగా వ్యర్థాలు వస్తాయని అందుకు సిద్ధంగా సంబంధిత సిబ్బంది, యంత్రాలు నిరంతరం విధులు నిర్వహించాలని పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్ కు ఆదేశించారు. నిరంతరం వ్యర్థాలను వెలికి తీసే యంత్రాలు, సిబ్బంది నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్నారని , వెలికి తీసిన వ్యర్థాలను ఏ రోజుకు ఆ రోజు 5 ట్రిప్పర్ల ద్వారా తరలించే ప్రక్రియ నిత్యం జరుగుతుందని, వర్షాలు కారణంగా చెట్లు కొమ్మలు, దుంగలు, అధిక సంఖ్యలో వస్త్రాలు గెడ్డ లోనికి వస్తున్నాయని తదితర వ్యర్థాలను అడ్డంకులు లేకుండా వెంటనే వెలికి తీసే చర్యలు చేపడుతున్నామని కమిషనర్ కు ఉప కార్యనిర్వాహక ఇంజనీరు భరణి కుమార్ కమిషనర్ కు తెలిపారు. ఎర్రిగెడ్డ పొంగిపొర్లకుం డా వ్యర్థాలను వెలికితీతకు ఏర్పాటుచేసిన మూడు స్క్రీన్లు సక్రమంగా పని చేసేలా గుత్తేదారునకు ఆదేశాలు జారీ చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ కు కమిషనర్ ఆదేశించారు.

వర్షాలు కారణంగా అన్ని ప్రాంతాల్లో ఏర్పడుతు న్న సమస్యలపై స్పందించి ఇప్పటికే అధికారు లు అన్ని ప్రదేశాల్లో పర్యవేక్షిస్తూ సమస్యలు పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం జరుగుతు న్నదని కమిషనర్ తెలిపారు. పలు ప్రాంతాల్లో ఏర్పడిన సమస్యలపై సిటీ ఆపరేషన్స్ సెంటర్ ద్వారా ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై వెంటనే పరిష్కార మార్గాలకు చర్యలు చేపట్టాలని అన్ని జోనల్ అధికారులకు ఆదేశించడం జరిగిందని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. జీవీఎంసీ యంత్రాంగం ప్రజలకు అందించే సేవలలో నిమ గ్నమైఉందని,ముఖ్యంగాలోతట్టు ,కొండవాలు, మురికివాడాల ప్రాంతాల ప్రజలు భయాందోళ నకు గురి కావద్దని కమిషనర్ ప్రజలకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ పద్మావతి,అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, ఎమిని టీస్ కార్యదర్శి గౌతమ్, గుత్తేదారు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనం గా సత్తెమ్మ తల్లి పండగ మహోత్సవం



**గాజువాక : పెన్ పవర్ , ఆగస్టు 17** పారిశ్రామిక ప్రాంతం గాజువాక రాజీవ్ మార్గంలో జరుగుతున్న శ్రీ సత్తమ్మ తల్లి పండుగలో పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ సత్తెమ్మ తల్లి కమిటీ వారు ఆహ్వానం మేరకు విచ్చేసిన పల్లా శ్రీనివాసరావు సత్తెమ్మ తల్లి ఆశీస్సులు గ్రామానికి ,ప్రాంతానికి ఉండాలని, కమిటీ సభ్యులందరితో మేమేకుమయి భవిష్యత్తులో గుడికి సంబంధించి ఏం అవసరం ఉన్నా నేను అందుబాటులో ఉంటాను అంటూ మాట ఇచ్చారు . గుడి అభివృద్ధిలో కూడా భాగస్వాములు అవుతాం అన్నారు. ఆలయ , కమిటీ సభ్యులు , తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం .





విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.

జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 17 :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయా లలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 ఆగస్టు 18 వ తేదీ సోమవా రం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు నిర్వహించబ డునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ఆగస్టు 18 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నాం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలి యపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# జలమయమైన మధురవాడ సర్వీస్ రోడ్డు

వర్షపునీరు నిలిచిన మధురవాడ సర్వీస్ రోడ్డు రాకపోకల అంతరాయం

అవరోధాల తొలగింపు చర్యలు చేపట్టిన:జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి





భారీ వర్షాలకు మధురవాడ సర్వీస్ రోడ్డుపై నీటి ప్రవాహానికి కొట్టుకువచ్చి పేర్కుపోయిన వర్షపు నీరు మట్టి రాళ్ళను ప్రజల ఫిర్యాదు మేరకు సిబ్బందితో పారిశ్యద్ధ కార్మికులతో తొలగించి పరిసరాలు శుభ్రం చేయించిన జీవీఎంసీ జోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి. గత రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు మధురవాడ నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు వర్షపు నీటి ప్రవాహానికి మట్టి రాళ్లు కొట్టుకు రావడంతో నీటి ప్రవాహానికి అడ్డుపడ్డాయి అప్రమత్తమై సిబ్బందితో వాటిని తొలగించారు రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రమాదాల నివారణకు స్పందించి చర్యలు చేపట్టడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు

# భారీ వర్షంతో చింతపల్లి- నర్సీపట్నం మధ్య రవాణా అంతరాయం





**జాతీయ రహదారి 516ఇ రాజు పాకల అప్రోచ్ రోడ్డు కు గండి.**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 17:-** చింతపల్లి మండలంలోతుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభావంతో కాలువ లు పొంగి పొర్లడంతో మండలంలో రాజుపాకల గ్రామంలో దగ్గర 516ఇ జాతీయ రహదారి చేపట్టిన బ్రిడ్జి నిర్మాణంలో ఉంది బ్రిడ్జి పక్కన వేసిన అప్రోచ్ రోడ్డుకు గండి పడింది. దీంతో వాహనాల రాకపోకలకుఅంతరాయం ఏర్పడింది. అప్రోచ్ రోడ్డుకు గండిపడి, పది అడుగులు పైగా నీటి ప్రవాహం రావడంతో ప్రధాన రహదారిపై రాకపోకలకు పూర్తిగా స్తంభించింది నర్సీపట్నం నుండి చింతపల్లి, సీలేరు, అంతర్రాష్ట్ర రవాణా స్తంభించింది. 12 గంటల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది.అలాగే మడిగుంట గ్రామం దగ్గర పంట పొలాలు నీట మునిగాయి దీంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. అల్పపీడన ప్రభావంతో సోమవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

## దుడ్డుపాలెం గ్రామం లో పిడుగు పడి 30 గొర్రెలు మృతి



**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 17:**చోడవరం మండలం దుడ్డుపాలెం గ్రామంలో గొర్రెలను మెపటానికి తీసుకొని వెళ్తే అకాల వర్షం కారణంగా పిడుగు పడి కుర్మ దాష్ తాత( 20 గొర్రెలు ), మొల్లి గోవిందా( 5),కుర్మ దాష్ రమణ (5) మొత్తమ్ 30 గొర్రెలు చనిపోవటం జరిగింది. వాటిమీదే ఆధార పడి నివసించే వారి జీవనఆధారం పోయిందని దాదాపు 250000 వేలు నుంచి మూడు లక్షలు వరుకు నష్టం ఉంటుందని ప్రభుత్వం వారిని ఆదుకోవాలి అని గ్రామస్తులు మనవి

## జూదం మరియు కోడి, గొర్రె పందాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 17** :విజయనగరం జిల్లాలో జూదం మరియు కోడి, గొర్రె పందాలు నిర్వహిస్తే, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆగష్టు 17న హెచ్చరించారు. ఇటువం టి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిత్యం నిఘా పెట్టినట్లు, మరింత విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామన్నారు. చట్ట వ్యతిరేక చర్య లకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని, వాటిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.

పేకాట మరియు కోడి, గొర్రె పందాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై నిఘా పెట్టి దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని, తరుచూ పట్టుబడిన నిందితులపై బైండ్ ఓవర్ కేసులు కూడా నమోదు చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఇప్పటికే ఆదేశిస్తూ, స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాల తో సంబంధిత పోలీసు అధికారులు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లో ను, తోటలలోను, పాడుబడిన భవనాలలోను పేకాట మరియు కోడి, గొర్రె పందాలు ఆడుతు న్నవారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ సహాయంతో దాడులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాలలో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేసి, పేకాట మరియు కోడి, గొర్రె పందాలు నిర్వహించే వారి సమాచారం ముందుగా సేకరించి దాడులు నిర్వహిస్తున్నా మని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మహిళా పోలీసుల ద్వారా క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు పేకాట ఆడుతూ పట్టుబడ్డ 1031 మందిపై 141 కేసులు నమోదు చేసి, రూ. 24,07,398 నగదును స్వాధీనం చేసుకున్నానుని, అదే విధంగా కోడి పందాలు అడుతూ పట్టుబడ్డ 174 మందిపై 35 కేసులు నమోదు చేసి, రూ. 1,13,679 నగదు, 75 పందెం కోళ్ళను, 4 పొట్టేళ్లను స్వాధీనం చేసుకు న్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు విజ్ఞత తో వ్యవహరించాలని, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన వద్దని, అసాంఘిక కార్యకలాపాల గురించిన ఏదైనా సమాచారాన్ని స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు అందించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రజలకు కోరారు.



# పాడి గేద మృతి




**టీ నర్సాపురం, పెన్ పవర్,ఆగస్టు 17:**విద్యుత్ షాక్ తో పాడి గేద మృతి. టి నర్సాపురం మండలం రైతు కొరివి ప్రసాద్ కే రామన్న పాలెం కు సంబంధించి పాడిగెద ఆదివారం మేత కోసం వెళ్ళిన సమయంలో ట్రాన్స్ఫారం దగ్గరలో ఉన్న వైరు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు ఉండొచ్చని రైతు స్వయంగా తెలిపారు.

# బిగ్ బాస్ విన్నర్ ఇంటి పై బుల్లెట్ల వర్షం... కారణం చెప్పిన నిందితులు!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ యూట్యూబర్, బిగ్ బాస్ హిందీ విన్నర్ ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. ఆదివారం (ఆగస్టు 17) తెల్లవారుజామున బైక్ లపై వచ్చిన దుండగులు గురుగ్రామ్ లోని సెక్టార్ 56లోని ఎల్విష్ ఇంటిపై దాదాపు 24 రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ సమయంలో కాల్పులకు పాల్పడింది తామేనంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది.అవును... ఎల్విష్ యాదవ్ ఇంటిపై గుర్తు తెలియని దుండగులు కాల్పుల జరిపిన సంగతి తెలిసిందే. అయితే కాల్పుల జరిగిన సమయంలో ఎల్విష్ ఇంట్లో లేడు. కాల్పుల సంఘటన ఆదివారం ఉదయం 5:30 నుంచి 6 గంటల మధ్య జరిగింది. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.ఇందులోభాగంగా... గురుగ్రామ్ లోని ఎల్విష్ ఇంటికి ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించారు. ప్రాథమిక దర్యాప్తులో ఎల్విష్ ను బెదిరించడానికి కాల్పులు జరిగి ఉండవచ్చని తేలిందని సమాచారం. మరోవైపు ఎల్విష్ ఇంటి చుట్టూ ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.ఈ సమయంలో ఈ దాడులకు పాల్పడింది ఎవరో చెబుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ దర్శనమిచ్చింది! ఇందులో భాగంగా... ఎల్విష్ యాదవ్ ఇంట్లో కాల్పులు జరిపింది విదేశాల్లో ఉన్న ఇద్దరు గ్యాంగ్ స్టర్లు హిమాన్షు భావు, నీరజ్ ఫరీద్ పురియా అని సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పేర్కొంది.ఈ సమయంలో రెండు తుపాకులతో పాటు "2020 నుండి భావు గ్యాంగ్" అనే టెక్స్ట్ ఉన్న ఈ పోస్ట్ లో, అక్రమ బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహిస్తున్నందున యూట్యూబర్ ఇంటిపై దాడి జరిగిందని పేర్కొంది. సోషల్ మీడియాలో అతడి లాంటి చీడపురుగులకు ఇదొక హెచ్చరిక అని, ఈ యాప్స్ ప్రమోట్ చేస్తే ఏ క్షణమైనా బుల్లెట్ దిగొచ్చని హెచ్చరిక జారీ చేసింది!

# మన అనుకుంటే ముంచేశారే.. ఎన్నికల కమిషన్ పై వైసీపీ రుసరుస



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై వైసీపీ తీవ్ర తర్జనభర్జన పడుతోంది. తమ పెట్టని కోటలకు బీటలు వారడం, ప్రధానంగా ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లభించకపోవడంతో ఘోర ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చిందని వైసీపీ భావిస్తోందని అంటున్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్నికల కమిషన్ వాటిని అడ్డుకుంటుందని, పోలింగు రోజు తమకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని వైసీపీ ఆశించిందని చెబుతున్నారు. అయితే వైసీపీ ఆలోచనలను పూర్తి విరుద్ధంగా పరిస్థితులు నెలకొనడంతో ఘోర ఓటమి ఎదురైందని ఆ పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఈ ఘోర ఓటమికి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు ఒక కారణమైతే ఎన్నికల కమిషన్ నుంచి ఆశించిన సాయం అందలేదని రగిలిపోతున్నారు. తాము కోరి తెచ్చుకున్న కమిషన్ ఇలా వ్యవహరించడమేంటని అంతర్గతంగా కుమిలిపోతున్నారని అంటున్నారు.

ప్రస్తుతం ఏపీ ఎన్నికల కమిషనర్ గా నీలం సాహ్ని వ్యవహరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన నీలం సాహ్ని రిటైర్ అయ్యాక ఎన్నికల కమిషనర్ అయ్యారు. అంతవరకు ఉన్న ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ తో వైసీపీ తీవ్రంగా విసిగిపోవడంతో తాము చెప్పినట్లు పనిచేసే అధికారి కమిషన్ గా ఉండాలని కోరుకుందని నీలం సాహ్నిని నియమించారని అంటున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, తాము చెప్పినట్లు విన్న కమిషన్ ఇప్పుడు ఆ స్థాయిలో సహకరించడం లేదని వైసీపీ నేతలు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలను ఉదాహరణగా చెబుతున్నారు. ఈ రెండు స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని తాము ఆధారాలతో ఫిర్యాదు చేసినా కమిషన్ పట్టించుకోలేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కమిషన్ చేష్టలుడిగి చూడటం వల్ల అధికార పార్టీ నేతలు మరింతగా రెచ్చిపోయారని వైసీపీ నేతలు రగిలిపోతున్నారు. తాము ఏరికోరి తెచ్చుకున్న ఎన్నికల కమిషన్ ఇలా వ్యవహరిస్తారని అనుకోలేదని గుంటూరు జిల్లాకు చెందిన ఓ నేత బహిరంగ వ్యాఖ్యలు చేయడం విశేషంగా చెబుతున్నారు.తాము ఒకటి ఆశిస్తే, అందుకు విరుద్ధంగా పరిస్థితులు మారిపోవడం, ఎన్నికల కమిషన్ నుంచి సహకారం లేకపోవడంతో చట్టబద్ధంగా పోరాడాలని వైసీపీ భావిస్తోంది. ముందుగా హైకోర్టులో ఎన్నికలలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ రీపోలింగుకు ఆదేశించాలని పిటిషన్ వేసింది. అయితే ఎన్నికల కమిషన్ విధుల్లో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పింది. దీంతో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల కౌంటింగ్ కూడా పూర్తయి ఫలితాలను ప్రకటించారు. మాజీ సీఎం జగన్ స్వస్థలంలో ఎదురైన ఓటమితో తీవ్రంగా కుంగిపోతున్న వైసీపీ.. అధికార పార్టీ అక్రమాలు చేసిందని ఆరోపిస్తూ అసలు సజావుగా ఎన్నికలు జరగలేదని అంటోంది. తమ వాదనకు మద్దతుగా ఎన్నికల కమిషన్ నుంచి పోలింగ్ నాటి వీడియో క్లిప్పులు ఇవ్వాలని దరఖాస్తు చేసిందని చెబుతున్నారు.పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పక్క మండలాలు, నియోజకవర్గాలకు చెందిన వారు వచ్చి స్థానికుల పేరుతో ఓట్లు వేశారని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి సంబంధించి కొన్ని ఫొటోలు, వీడియోలు విడుదల చేసింది. అయితే వీటిని మార్ఫింగ్ చేశారని టీడీపీ ఎదురుదాడి చేస్తోంది. ఇదే సమయంలో మాజీ మంత్రి అంబటి తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన ఓ వీడియోను టీడీపీ ప్రస్తావిస్తోంది. పశ్చిమబెంగాల్ వీడియోను తీసుకువచ్చి ఫేక్ ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఆరోపణలను తిప్పికొడుతోంది. అయితే తమ వాదన కరెక్ట్ అని నిరూపించుకోడానికి ఎన్నికల కమిషన్ రికార్డు చేసిన సమాచారం తెప్పించుకోవడం ఒకటే మార్గమని భావించిన వైసీపీ.. పోలింగుకు సంబంధించి సమగ్ర వివరాలు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు చెబుతున్నారు.పోలింగు జరుగుతున్నప్పుడు నమోదు చేసిన వెబ్ కాస్టింగు సమాచారంతోపాటు పోలింగ్ కేంద్రాల వెలుపల సీసీ కెమెరా రికార్డింగులు, పోలింగ్ అధికారి నమోదుచేసిన డైరీ, ఏజెంట్ల వివరాలు, ఫామ్-12, ఫామ్-32 వంటివాటిని ఇవ్వాలని కోరుతోంది. అయితే వైసీపీ ఇలా అడగడాన్ని గొంతెమ్మ కోర్కెలుగా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని, ఎక్కడైనా అల్లర్లు, మూకదాడులు జరిగితే మీడియాలో వచ్చేది కదా? అంటూ టీడీపీ ప్రశ్నిస్తోంది. వైసీపీకి సొంత మీడియా ఉన్నా, ఎక్కడా అల్లర్లు, అక్రమాలు జరిగినట్లు రికార్డు కాలేదని, ఎన్నికల కమిషన్ వీడియోల్లో కూడా ఇదే కనిపిస్తోందని అంటున్నారు. అయితే తమ ఓటమిని అంగీకరించని వైసీపీ, ఎన్నికల కమిషన్ నుంచి తీసుకున్న సమాచారంతో ఏం చేయనుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# సోమవారం ద్వై, శుక్రవారం త్రై.. ఈసారి కాకపోతే పరిస్థితి?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉక్రెయిన్ - రష్యా మధ్య జరుగుతున్న యుద్ధానికి ముగింపు పలకడంపై చర్చించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అవిరామంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ఇప్పటికే అలాస్కాలో భేటీ అయ్యారు. అనంతరం సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశం అంశం తెరపైకి వచ్చింది.

అవును... ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ఆగాలని అటు అగ్రరాజ్యంతో పాటు ఇటు యూరోపియన్ కంట్రీలు బలంగా కోరుకుంటున్నాయి. ఈ సమయంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సోమవారం ట్రంప్ తో భేటీ అవ్వనున్నారు. ఈ సమావేశానికి యూరోపియన్ దేశాల నాయకులను కూడా ట్రంప్ ఆహ్వానించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ భేటీ మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ సమయంలో... ఫిన్ లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ లేదా నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే జెలెన్ స్కీతో పాటు రావచ్చని పొలిటికో నివేదించింది. స్టబ్, రుట్టే ఇద్దరూ ట్రంప్ తో సత్సంబంధాలను కొనసాగిస్తూ దౌత్యపరమైన బఫర్ లుగా వ్యవహరిస్తారు. ఈ సమయంలో ట్రంప్ - జెలెన్ స్కీల మధ్య ఎలాంటి ఘర్షణ జరగకుండా నిరోధించడం వీరి పని అని అంటున్నారు.

**త్వరలో త్రైపాక్షిక భేటీ!:**

అటు పుతిన్ తో భేటీ ముగిసిన అనంతరం సోమవారం జెలెన్ స్కీతోనూ చర్చలు జరగనున్న నేపథ్యంలో... త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశం గురించి ట్రంప్ జెలెన్ స్కీ ఫోన్ లో మాట్లాడుకొన్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు అధ్యక్షుల మధ్య సమావేశాన్ని ఆగస్టు 22న ఏర్పాటు చేయాలని అమెరికా అధ్యక్షుడు యోచిస్తున్నట్లు ఆ దేశ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ విషయాన్ని పుతిన్ తో సమావేశం అనంతరం ట్రంప్ యూరోపియన్ నాయకులతో చెప్పినట్లు సమాచారం.

ఇదే విషయంపై జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మాట్లాడుతూ.. సోమవారం ట్రంప్, జెలెన్ స్కీల మధ్య సమావేశం జరిగిన అనంతరం ముగ్గురు నేతల మధ్య త్రైపాక్షిక సమావేశాం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. యుద్ధం ముగింపుపై సోమవారం కీలక ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు.

కాగా.. ఉక్రెయిన్ తో యుద్ధం గురించి ఇటీవల అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్ లు భేటీ అయ్యి రెండున్నర గంటలకు పైగా చర్చించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఎలాంటి ఒప్పంద ఫలితమూ రాలేదు కానీ... చర్చలు సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. సమావేశం గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్ స్కీ చేతుల్లోనే ఉందని అన్నారు.

# షాకింగ్... మ్యూజిక్ సిస్టంలో బాంబు... ప్రేమించిన మహిళ భర్తకు గిఫ్ట్!


**హైదరాబాద్ పెన్ పవర్:** కాలేజీ రోజుల్లో ఓ వ్యక్తి, ఒక అమ్మాయిని ప్రేమించాడు.. అయితే, అది కాస్తా వన్ సైడ్ లవ్ గానే మిగిలిపోయింది. ఈ క్రమంలో సదరు యువతికి ఇటీవల వివాహం జరిగింది. ఈ సమయంలో తాను ప్రేమించినామె భర్తను ఎలాగైనా అంతమొందించాలని నిందితుడు కుట్రపన్నాడు. అందుకు అతడు ఎంచుకున్న దారి.. మ్యూజిక్ సిస్టంలో స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, ఆ మహిళ భర్తకు బహుమతిగా పంపడమే.అవును... ఛత్తీస్ గఢ్ కు చెందిన 20 ఏళ్ల ఎలక్ట్రీషియన్.. మ్యూజిక్ సిస్టమ్ స్పీకర్ లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ (ఐఈడీ) అమర్చి, తాను ప్రేమించిన మహిళ భర్తకు బహుమతిగా పంపాడని పోలీసులు ఆదివారం తెలిపారు. నిందితుడు ఆన్ లైన్ ట్యుటోరియల్స్ ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేసి, ప్లగిన్ చేసినప్పుడు పేలిపోయేలా దానిని రూపొందించాడని తెలిపారు. అతని గూగుల్ హిస్టరీ ఈ విషయాన్ని బహిర్గతం చేసిందని అన్నారు.



దీంతొ... ఈ కేసులో ప్రధాన నిందితుడు వినయ్ వర్మతో పాటు మరో ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఖైరాఘర్ - చుయిఖాదన్ - గండాయ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) లక్ష్య శర్మ తెలిపారు. మిగిలినవారు... పరమేశ్వర్ వర్మ (25), గోపాల్ వర్మ (22), ఘసిరామ్ వర్మ (46), దిలీప్ ధీమార్ (38), గోపాల్ ఖేల్వార్, ఖిలేష్ వర్మ (19)గా వెల్లడించారు.మూడు, నాలుగు రోజుల క్రితం నకిలీ ఇండియా పోస్ట్ లోగోతో అందంగా గిఫ్ట్ ప్యాక్ చేయబడిన అనుమానాస్పద పార్శిల్ డెలివరీ చేయబడినప్పుడు ఈ కుట్ర వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఆ పార్శిల్ అఫ్సర్ ఖాన్ పేరు మీద వచ్చిందని.. ఆయనను లక్ష్యంగా చేసుకునే పంపించారని.. అయితే ఆ పార్శిల్ అనుమానాస్పదంగా ఉందని గుర్తించిన ఖాన్ వెంటనే పోలీసులకు సమాచారం అందించాడని తెలిపారు.ఈ సమయంలో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్ ఆ ప్యాకింగ్ ని పరిశీలించగా... కొత్త స్పీకర్ లోపల సుమారు 2 కిలోల ఐఈడీని దాచిపెట్టినట్లు కనుగొన్నట్లు ఎస్పీ తెలిపారు. ఆ ఐఈడీకి కరెంట్ సప్లై అవ్వగానే పేలిపోయేలా అది రూపొందించబడిందని తేలిందని తెలిపారు. ఇందులో జెలటిన్ స్టిక్స్ ను ప్రాథమిక పేలుడు పదార్థంగా ఉపయోగించారని వెల్లడించారు.

వాస్తవానికి ఎలక్ట్రీషియన్ అయిన వర్మ.. స్పీకర్ ను కొనుగోలు చేసి ఆన్ లైన్ ట్యుటోరియల్ లను ఉపయోగించి ఐఈడీని అసెంబుల్ చేశాడని.. అతని మొబైల్ ఫోన్ లోని గూగుల్ హిస్టరీలో "పోలీసులకు దొరక్కుండా బాంబుతో ఒక వ్యక్తిని చంపడం ఎలా? " అనే విషయం సెర్చ్ చేసినట్లు ఉందని ఎస్పీ శర్మ తెలిపారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్..! ఒక్కసారిగా ఉలిక్కిపడిన హైదరాబాద్



**హైదరాబాద్ పెన్ పవర్:** భాగ్యనగరంలో మైనర్ల అక్రమ రవాణా ముఠాల దారుణాలు మరోసారి బయటపడ్డాయి. బంగ్లాదేశ్‌కు చెందిన 15 ఏళ్ల బాలిక ఆరు నెలలుగా దళారుల చెరలో మగ్గుతున్నది. చివరికి ధైర్యం చేసి బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లోకి చేరి తన వేదనను వెల్లడించింది.

**మాయమాటలతో వలలోకి**

ఢాకాకు చెందిన రూపా అనే మహిళ పర్యటన పేరుతో భారత్‌కి తీసుకెళ్తానని నమ్మబలికిందని బాలిక పోలీసులకు తెలిపింది. బోటులో సరిహద్దు దాటి, రైలు మార్గంలో హైదరాబాద్ చేరుకున్న తరువాత ఆమెను 20 వేలకు అమ్మేశారు. దీంతో బాధితురాలు బలవంతంగా వ్యభిచార కూపంలోకి నెట్టబడింది.

**హోటళ్లలో బలవంతం**

దళారులు హోటళ్లలో కస్టమర్లకు దగ్గరకు తీసుకెళ్లేవారని బాలిక చెప్పింది. మహమ్మద్ సమీర్ అనే వ్యక్తి తరచూ తనను కస్టమర్ల దగ్గరికి తీసుకెళ్లేవాడని వివరించింది. ఒక సందర్భంలో పోలీస్‌స్టేషన్ కనిపించగానే పరుగెత్తి లోపలికి చేరి సహాయం కోరిందని వివరించింది.

**బాలిక ధైర్యం.. ముఠా ఆగడాలు బహిర్గతం**

చెల్లుబాటు అయ్యే పత్రాలు లేవనే భయంతో ఇంతకాలం నోరెత్తలేదని, జైలుకు పంపుతారేమోనని కలవరపడ్డానని బాలిక పేర్కొంది. కానీ చివరికి చేసిన ప్రయత్నం ముఠా ఆకృత్యాలను బట్టబయలు చేసింది.

**తల్లిదండ్రుల అన్వేషణలో పోలీసులు**

బంగ్లాదేశ్‌లో ఆమె తల్లిదండ్రులను కనుగొనడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ లో ఇటీవలి కాలంలో మైనర్ల అక్రమ రవాణా విపరీతంగా పెరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

**పెరుగుతున్న ముప్పు**

రాజ్యసభలో సమర్పించిన గణాంకాల ప్రకారం, ఇటీవల 1,301 మంది మైనర్లు హైదరాబాద్ లో అక్రమ రవాణాకు గురయ్యారు. నకిలీ గుర్తింపులతో బంగ్లాదేశ్ నుంచి వలసలు జరుగుతున్నాయని అధికారులు ధృవీకరించారు. అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక దాడులు జరుగుతున్నా ఈ ముఠాలు నియంత్రణలోకి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**కఠిన చర్యలే మార్గం**

ఈ ఘటన మరోసారి చాటింది. మైనర్ల రక్షణ కోసం కఠిన పర్యవేక్షణ, ప్రజల సహకారం, అంతర్జాతీయ సమన్వయం అత్యవసరమని రూడీ చేసింది.

**బాధితులకు అండగా నిలిస్తేనే..**

15ఏళ్ల బాలిక చేసిన ధైర్యానికి పోలీసులు అండగా నిలిచారు. ఇలా మోసపోయిన బాలికలకు సమాజం కూడా భరోసా ఇచ్చినప్పుడు మానవ అక్రమ రవాణా ముఠాల నుంచి బయటపడతారు. బాలికల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మాయమాటలతో మోసగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే హ్యూమన్ ట్రాఫికింగ్ ను నిర్మూలించవచ్చు.

# ఆసియా కప్‌కు పాకిస్తాన్ జట్టు ప్రకటన.. స్టార్ ప్లేయర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ ఔట్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్లామాబాద్: ఆసియా కప్ 2025 కోసం పాకిస్థాన్ తమ జట్టును ప్రకటించింది. మొత్తం 16 మందితో కూడిన స్క్వాడ్?ను అనౌన్స్ చేసిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. స్టార్ ప్లేయర్లు బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్?లకు ఊహించని షాక్ ఇచ్చింది. ఈ ఇద్దరిని ఆసియా కప్ కోసం ఎంపిక చేయకుండా మొండిచేయి చూపించింది. తద్వారా పాకిస్థాన్ క్రికెట్లో గ్రేట్ ప్లేయర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన బాబర్ అజామ్ 8 సంవత్సరాల తర్వాత తొలిసారి జట్టుకు దూరమయ్యాడు. పాక్ స్టార్ ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్?కు కూడా ఆసియా కప్ జట్టు నుంచి ఉద్వాసన పలికింది పీసీబీ. గతకొంత కాలంగా ఫామ్?లేమితో ఇబ్బంది పడుతుండటంతోనే ఈ ఇద్దరూ సీనియర్లను పక్కకు పెట్టినట్లు పీసీబీ స్పష్టం చేసింది. యంగ్ ప్లేయర్ సల్మాన్ అలీ అఘాకు జట్టు పగ్గాలు అప్పగించింది. ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ, ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకున్నారు. కాగా.. 2025, సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు దుబాయ్, అబుదాబి వేదికగా ఆసియా కప్ 2025 ఎడిషన్ జరగనుంది. ఈ సారి టీ20 ఫార్మాట్?లో జరగనున్న ఆసియా కప్?లోపాకిస్తాన్, ఇండియా, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ ఏలో తలపడనున్నాయి. ఈ టోర్నీలో పాకిస్తాన్ తన తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 12న ఒమన్‌తో ఆడనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థులు పాకిస్థాన్, భారత్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం ఇండియా, పాకిస్థాన్ క్రికెట్ ఫ్యాన్సే కాకుండా యావత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రియులు ఎదురు చూస్తున్నారు. అయితే, ఆసియా కప్?లో భారత్ పాక్ ఆడనున్న మ్యాచ్?పై సంధిగ్ధం నెలకొంది. ఇటీవల భారత్ పాకిస్థాన్ మధ్య చోటు చేసుకున్న సైనిక ఘర్షణల వల్ల భారత్ ఈ మ్యాచును బైకాట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే మాత్రం క్రికెట్ ప్రియులకు తీవ్ర నిరాశ అనే చెప్పవచ్చు. ఆసియా కప్ 2025 పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అలీ అఘా (కెప్టెన్),

అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్ , ఫఖర్ జమాన్ , హరీస్ రవూఫ్, హసన్ అలీ , హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ వపెర్జ్, మొహమ్మద్ వాపెర్జ్ (వికెట్, మొహమ్మద్ వాపెర్జ్), సాహిబ్జాదా ఫర్హాన్, సైమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

# బుమ్రా, షమీల వారసుల వేట... 22 మంది కుర్రాళ్లకు బీసీసీఐ ప్రత్యేక శిక్షణ!



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ షమీలకు వారసులుగా నిలిచే తర్వాతి తరం ఫాస్ట్ బౌలర్లను సిద్ధం చేసేందుకు బీసీసీఐ నడుం బిగించింది. ఈ దిశగా కీలక అడుగు వేస్తూ, దేశవాళీ సీజన్ ప్రారంభానికి ముందు యువ పేసర్ల కోసం బెంగళూరులో ఒక ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని నిర్వహించింది.ఏబెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) వేదికగా జరిగిన ఈ ఫాస్ట్ బౌలింగ్ డెవలప్‌మెంట్ క్యాంపులో మొత్తం 22 మంది బౌలర్లు పాల్గొన్నారు. వీరిలో ప్రత్యేకంగా గుర్తించిన 14 మంది పేసర్లతో పాటు, అండర్-19 జట్టుకు చెందిన 8 మంది యువ ఆటగాళ్లు ఉన్నారు. జాతీయ క్రికెట్ అకాడమీ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ ట్రాయ్ కూలే మార్గదర్శకత్వంలో ఈ శిబిరం జరిగింది. బౌలర్ల ఫిట్‌నెస్‌ను అంచనా వేయడంతో పాటు, వారి నైపుణ్యాలు, వ్యూహాత్మక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడంపై ప్రధానంగా దృష్టి సారించినట్లు బీసీసీఐ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొంది.

ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో టెస్టు అరంగేట్రం చేసిన అన్షుల్ కాంబోజ్‌తో పాటు, ఐపీఎల్‌లో సత్తా చాటిన హర్షిత్ రాణా ఈ శిబిరంలో కఠోర సాధన చేస్తూ కనిపించారు. వీరితో పాటు సిమర్‌జీత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, సూర్యాంశ్ షెడ్గే వంటి పలువురు యువ ఆటగాళ్లు ఈ క్యాంపులో పాల్గొన్నారు. ఆసక్తికరంగా, శ్రేయస్ అయ్యర్, సుయాశ్ శర్మ కూడా సీఓఈలో ఫిట్‌నెస్ పరీక్షల కోసం హాజరయ్యారు. విజయ్‌కుమార్ వైశాఖ్, ఖలీల్ అహ్మద్, యశ్ ఠాకూర్, రాజ్ బావా కూడా ఈ క్యాంపులో భాగమైనట్లు సమాచారం. ఆగస్టు 28 నుంచి దులీప్ ట్రోఫీతో దేశవాళీ 2025/26 సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో, భవిష్యత్తులో అంతర్జాతీయ టోర్నమెంట్లలో సీనియర్ బౌలర్లపై భారం తగ్గించేలా బలమైన పేస్ దళాన్ని తయారు చేయడమే లక్ష్యంగా బీసీసీఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

# డెవాల్డ్ బ్రెవిస్ వివాదంపై ఎట్టకేలకు మౌనం వీడిన అశ్విన్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత వెటరన్ స్పిన్నర్, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇటీవల క్రికెట్ వర్గాల్లో పెద్ద దుమారాన్నే రేపాయి. ఐపీఎల్ 2025 సీజన్‌కు గాను దక్షిణాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రెవిస్‌ను సీఎస్‌కే తీసుకోవడంపై ఆయన చేసిన కామెంట్స్ వివాదాస్పదం కావడంతో, అశ్విన్ స్వయంగా దీనిపై వివరణ ఇచ్చాడు. గాయపడిన ఆటగాడి స్థానంలో బ్రెవిస్‌ను జట్టులోకి తీసుకునేందుకు సీఎస్‌కే 'కొంచెం అదనంగా' చెల్లించి ఉండొచ్చని అశ్విన్ తన యూట్యూబ్ చానెల్‌లో వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీయడంతో, ఆయన మరో వీడియోలో దీనిపై స్పష్టతనిచ్చాడు. "ఈ రోజుల్లో నిజాలు చెప్పినా వాటికి వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది" అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంలో ఆటగాడిది గానీ, ఫ్రాంచైజీది గానీ ఎలాంటి తప్పు లేదని అశ్విన్ స్పష్టం చేశాడు. "ఏదైనా ఫ్రాంచైజీకి ఓ ఆటగాడు అవసరమైతే, వారు ఆటగాడితో లేదా అతని ఏజెంట్‌తో మాట్లాడి బీసీసీఐకి తెలియజేస్తారు. ఐపీఎల్ పాలకమండలి ఆమోదం తెలిపిన తర్వాతే ఆటగాడు జట్టులోకి వస్తాడు. ఈ ప్రక్రియలో ఏదైనా తప్పు జరిగి ఉంటే, ఐపీఎల్ అసలు అనుమతి ఇచ్చేదే కాదు" అని ఆయన వివరించాడు.

గతంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) కూడా విధ్వంసకర ఆటగాడు క్రిస్ గేల్‌ను ఇలాగే రీప్లేస్‌మెంట్‌గా తీసుకుందని, ఆ తర్వాత అతడు సూపర్ స్టార్ అయ్యాడని అశ్విన్ గుర్తుచేశాడు. "గాయపడిన ఆటగాళ్ల స్థానంలో కొత్తవారిని తీసుకోవడం ఐపీఎల్‌లో సాధారణమే. నా అసలు ఉద్దేశం బ్రెవిస్ ఎంత అద్భుతంగా ఆడుతున్నాడో చెప్పడమే కానీ, వివాదం సృష్టించడం కాదు" అని తెలిపాడు. ఈ రోజుల్లో పూర్తి వీడియోలు చూడకుండా చిన్న చిన్న క్లిప్పులు, హెడ్‌లైన్లు చూసి తప్పుడు అభిప్రాయాలకు వస్తున్నారని అశ్విన్ ఆవేదన వ్యక్తం చేశాడు. "డెవాల్డ్ బ్రెవిస్ ఒక అద్భుతమైన ఆటగాడు. అతడి రూపంలో చెన్నైకి ఒక బంగారం దొరికింది. అతడిని ఎంపిక చేసిన వారి నిర్ణయం చాలా సరైనది" అని ప్రశంసించాడు.ం

# ఆ నటికి థర్డ్ క్లాస్ లోనే ఉప్పెనొచ్చిపోయింది!



మోనికా వైబ్‌లో కృతి శెట్టి



నిధి అగర్వాల్ ఎర్రటి చీరలో మెరిసి పోయింది

క్రష్ లేని హీరోయిన్ ఉండదు. స్టార్ హీరోలపై నవతరం భామల క్రష్ ఎప్పటికప్పుడు రివీల్ చేస్తూనే ఉంటా రు. సినిమాల్లోకి రాకముందే? స్కూల్.... కాలేజ్...జాబ్ చేస్తోన్న సమయంలోనూ భామా మణుల క్రష్ విష యాలు ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. సినిమాల్లోకి వచ్చిన తర్వాత హీరోలపై క్రష్‌ని అంతే ఓపెన్ అవుతుంటారు. తాజాగా కృతిశెట్టి క్రష్ గురించి రివీల్ చేసింది. బేబమ్మకు ఏ హీరోపై క్రష్ లేదు కానీ ..స్కూల్లో ఉన్న సమయంలో స్నేహితుడి స్నేహితుడిపై మాత్రం క్రష్ ఉండేదని తెలిపింది.

**క్రష్ లేని హీరోయిన్:**

స్కూల్ అంటే హైస్కూల్ కూడా కాదు. ఎలిమెంట్రీ స్కూల్ క్రష్ ఇది. మూడవ తరగతి చదువుతోన్న సమ యంలో ఉన్న క్రష్ ఇది. తొలిసారి అబ్బాయిపై క్రష్ అన్నది ఉప్పొనొచ్చినట్లు వచ్చి పోయిందని తెలిపింది. ఆ తర్వాత ఎవరి మీద ఎలాంటి క్రష్ లేదని తెలిపింది. స్కూల్..కాలేజ్..సినిమాల్లోకి వచ్చిన తర్వాత ఎవరైనా? అంటే ఛాన్సే లేదని తేల్చేసింది. అంటే బేబమ్మకు ఏ హీరోపైనా క్రష్ లేదని క్లియర్ చెప్పినట్లు. ఇక ఈ కన్నడిగి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు.

**అంచనాలు తారుమారు:**

టాలీవుడ్ కి తారా జువ్వలా దూసుకొచ్చినా? కెరీర్ ని మాత్రం సక్సస్ ఫుల్ గా కొనసాగించ లేకపోయింది. %-%ఉప్పెన%-% తో మెరిసినా ఆసక్సెస్ ని సరిగ్గా ట్రాక్ ఎక్కించలేకపోయింది. అవకాశాలొచ్చినా? అమ్మడికి సక్సస్ రూపంలో అదృష్టం కలిసి రాలేదు. కృతి అందం..అభినయానికి పెద్ద స్టార్ అవుతుందనుకున్న వారి అంచనాలు తల్లకిందులయ్యాయి. ప్రస్తుతం కృతి కోలీవుడ్ లో కెరీర్ ని నెట్టికొస్తుంది. అక్కడ మాత్రం మంచి అవకాశాలే అందుకుంటుంది. కార్తీ హీరోగా నటిస్తోన్న %-%వా వత్తైయార్%-% లో నటిస్తోంది.

**టాలీవుడ్ కి టచ్ లో:**

ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అలాగే నయనతార ప్రొడక్షన్ హౌపస్ లో తెరకెక్కుతోన్న 'లవ్ ఇన్సురెన్స్ కంపెనీ' లో నటిస్తోంది. ఇందులో ప్రదీప్ రంగనాథ్ హీరో. అన్ని పనులు పూర్తి చేసుకుని సెప్టెంబర్ లో రిలీజ్ కానుందీ చిత్రం. అలాగే 'జెన్నీ' అనే మరో చిత్రం లోనూ నటిస్తోంది. ఈ రెండు సినిమాలపై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. సక్సస్ తో కోలీవుడ్ లో స్ట్రాంగ్ గా నిలబడాలని చూస్తోంది. అక్కడ విజయాలతో టాలీవుడ్ లోనూ కంబ్యాక్ అవ్వాలని చూస్తోంది. ఇక్కడ అవకాశాలు వదిలేయలేదు. పాత పరిచయాలతో కొత్త అవకాశాల కోసం ప్రయత్నిస్తోంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com